TGTEL/25/A0827
# ప్రజా దివాస్
తెలుగు దినపత్రిక
prajadivvs57@gmail.com

విలేఖరులు కావలెను
అసలైన అక్షర జ్ఞానాన్ని తెలియజేస్తూ ... విలువలతో కూడిన జీవన శైలిలో ప్రేరణ కలిగించే విషయాలపై అవగాహన కలిగిస్తూ ... ప్రజల సాధకబాధకాల్లో మమేకమై పరిష్కార మార్గాలపై ప్రేరణ కలిగించాలి అనుకుంటున్నారా.. ? బాధ్యతయుతమైన జర్నలిజంలో రాణించాలనుకుంటున్నారా ... ? అయితే రండి ... అక్షరాన్ని అనుకున్న విధంగా రాద్దాం..
సెల్ : 9000281049
నియోజకవర్గ ఇంచార్జ్‌లు, జిల్లా స్టాఫర్‌లు మండల రిపోర్టల్‌లు కావలెను...

సంపుటి : 3 సంచిక : 266 | శనివారం 19-09-2026 | ఎడిటర్: ఎస్ ఎన్ మౌనిక | పేజీలు : 8 వెల 3 /-

# మైనర్‌పై గ్యాంగ్‌రేప్..
# మృతదేహాన్ని పీక్కుతిన్న కుక్కలు

## ఘోరం:

దేశ రాజధాని దిల్లీలో దిగ్భ్రాంతికర ఘటన వెలుగుచూసింది. నమ్మి స్నేహితుల వెంట వెళ్లిన ఓ బాలిక.. వారి చేతుల్లో సామూహిక అత్యాచారానికి గురైంది. వారు ఆమెను చంపి, పొలాల్లోకి విసిరేశారు. ఆ తర్వాత మృతదేహాన్ని కుక్కలు పీక్కుతినడం సంచలనంగా మారింది. పోలీసులు వెల్లడించిన వివరాల ప్రకారం..దిల్లీ కి చెందిన 17 ఏళ్ల బాలిక స్నేహితుడిని కలిసేందుకు బయటకు వెళ్లింది. ఆ ఫ్రెండ్‌తో పాటు అతడికి తెలిసిన మరో ముగ్గురు మైనర్లతో కలిసి ఒక టెంపోలో ప్రయాణించింది. ఆ వాహనంలోనే వారు మద్యం తాగి.. బాలికపై సామూహిక అత్యాచారానికి పాల్పడ్డారని పోలీసులు తెలిపారు .

మిగతాది 2లో



# ఓటు చోరీ.. ప్రభుత్వం చోరీ..

## ఇప్పుడు పార్టీ చోరీ: రాహుల్ గాంధీ



మిగతాది 2లో

## పుట్టిన బిడ్డకు బంగారు ఉంగరం..
## 28న ప్రారంభం




మిగతాది 2లో

చెన్నై: ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన మరో హామీని నెరవేర్చేందుకు సీఎం విజయ్ నేతృత్వంలోని టీవీకే ప్రభుత్వం సిద్ధమైంది. ప్రభుత్వ ఆస్పత్రుల్లో జన్మించిన ప్రతి చిన్నారికీ ఒక గ్రాము బంగారు ఉంగరం ఇచ్చే పథకాన్ని ఈ నెల 28 నుంచి ప్రారంభించబోతున్నట్లు ప్రభుత్వం వెల్లడించింది. 'మేనమామ బంగారు ఉంగరం' పేరుతో ఈ పథకాన్ని సీఎం విజయ్ లాంఛనంగా ప్రారంభించనున్నారు.



# సిద్దిపేట జిల్లాలో విషాదం..
# ట్రాక్టర్‌ను ఢీ కొట్టిన ఆర్టీసీ బస్సు..

తిమ్మారెడ్డి పల్లి: సిద్దిపేట జిల్లా కొండపాక మండలం తిమ్మారెడ్డి పల్లి దగ్గర ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. ట్రాక్టర్‌ను ఆర్టీసీ బస్సు వెనకాల నుంచి ఢీకొట్టింది. ఈ ఘటనలో 15 మందికి తీవ్ర గాయాలయ్యాయి. ఆస్పత్రికి తరలించారు. తిమ్మారెడ్డిపల్లి రాజు రహదారిపై ట్రాక్టర్‌పై వెళ్తున్న కూలీలను సిద్దిపేట డిపో ఆర్టీసీ బస్సు ఢీ కొట్టింది. ఇక.. మరో ప్రమాదంలో కారు అదుపు తప్పి డివైడర్‌ను ఢీ కొట్టింది.

## 15 మందికి తీవ్ర గాయాలు

### నార్సింగి--ఇబ్రహీం బాగ్ రోడ్డుపై ఘోర ప్రమాదం
### అదుపుతప్పి డివైడర్‌ను ఢీకొట్టిన ఇన్నోవా క్రిస్టా

నార్సింగి నుంచి ఇబ్రహీం బాగ్ వైపు వెళ్లే ప్రధాన రహదారిపై ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. వేగంగా దూసుకెళ్తున్న టీజీ07నూ0565 నంబర్ గల ఇన్నోవా క్రిస్టా కారు అదుపుతప్పి డివైడర్‌ను ఢీకొట్టింది. అనంతరం ఎదురుదిశలో ఉన్న షాపుల్లోకి కారు దూసుకెళ్లడంతో భారీగా ఆస్తి నష్టం జరిగింది. ఈ ప్రమాదంలో పలువురికి గాయాలైనట్లు సమాచారం.

షాపులు ధ్వంసం కాగా, ప్రమాదం ధాటికి కారు ముందు భాగం పూర్తిగా నుజ్జునుజ్జయింది. ఒక్కసారిగా జరిగిన ప్రమాదంతో స్థానికులు తీవ్ర భయాందోళనకు గురయ్యారు. సమాచారం అందుకున్న గోల్కొండ పోలీసులు ఘటనాస్థలికి చేరుకుని పరిస్థితిని పరిశీలించారు. కారు డ్రైవర్ మద్యం మత్తులో ఉన్నాడా లేక ప్రమాదానికి అతివేగం, నిర్లక్ష్య డ్రైవింగ్ లేదా మరేదైనా కారణమా అనే కోణాల్లో గోల్కొండ పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

# రేవంత్.. మా ఆస్తులు తీసుకుని రూ.వెయ్యి కోట్లు ఇవ్వండి: కేటీఆర్



మిగతాది 2లో

# హైకోర్టు తీర్పు..

## కాంగ్రెస్ పార్టీకి చెంపదెబ్బ:



మిగతాది 2లో

హైదరాబాద్: ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్‌పై అనర్హత వేటు వేస్తూ హైకోర్టు ఇచ్చిన తీర్పుపై బీఆర్ఎస్ ఎమ్మెల్యే, పిటిషనర్ కౌశిక్‌రెడ్డి స్పందించారు. తెలంగాణ భవన్‌లో ఆయన మీడియాతో మాట్లాడుతూ... దానంపై అనర్హత వేటు.. బీఆర్ఎస్ పార్టీకి లభించిన విజయమని పేర్కొన్నారు. "అమ్ముడుపోతే.. అనర్హత వేటు తప్పదని మేం గతంలోనే చెప్పాం. హైకోర్టు తీర్పు కాంగ్రెస్ పార్టీకి చెంపదెబ్బ.




# తాగు నీటికే తొలి ప్రాధాన్యత:

## తెలంగాణపై ఎల్‌నినో ప్రభావం తీవ్రం

- వర్షాభావ పరిస్థితులతో రైతులకు ఇబ్బందులు
- రిజర్వాయర్లలో నీటి నిల్వలు తగ్గుదల
- శ్రీశైలంలో 153 నుంచి 61 టీఎంసీలకు తగ్గిన నీరు

హైదరాబాద్: తెలంగాణపై ఎల్ నినో ఎఫెక్ట్ తీవ్రంగా ఉందని.. ఎల్ నినో ప్రభావంతో వర్షాభావ పరిస్థితులు కనిపిస్తున్నాయని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. వర్షాలు లేక రైతాంగం తీవ్ర ఇబ్బందులు పడుతోందన్నారు. వర్షాకాల అసెంబ్లీ సమావేశాల్లో భాగంగా శుక్రవారం (సెప్టెంబర్ 18) సభలో ఎల్ నినోపై ప్రభుత్వం స్వల్పకాలిక చర్చ చేపట్టింది. మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి చర్చను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దేశ వ్యవసాయ రంగానికి జీవనాధారమైన నైరుతి రుతుపవనాలపై ఎల్ నినో ప్రభావం ఉందని చెప్పారు. నగరపర్యటనలను అన్వేషించండి ఎల్ నినో సమయంలో కరువు ఏర్పడుతుందని శాస్త్రవేత్తలు చెబుతున్నారని తెలిపారు. ఎల్ నినో పరిస్థితులను సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు మా ప్రభుత్వం సిద్ధంగా ఉందని చెప్పారు. ఎల్ నినో గురించి తెలియగానే రైతులను హెచ్చరించామని..
వర్షాభావ పరిస్థితుల దృష్ట్యా

మిగతాది 2లో

## దుగరాజపట్నంలో గ్రీన్‌ఫీల్డ్
# షిప్‌యార్డ్..
## ఏపీ ప్రభుత్వం కీలక ఒప్పందం



మిగతాది 2లో

## ఆర్టీసీలో గుర్తింపు సంఘం ఎన్నికల షెడ్యూల్ విడుదల



మిగతాది 2లో

హైదరాబాద్: తెలంగాణ ఆర్టీసీ లో కార్మికులు ఎనిమిదేళ్లుగా ఎదురుచూస్తున్న గుర్తింపు సంఘం ఎన్నికలకు ఎట్టకేలకు షెడ్యూల్ విడుదలైంది. ఈనెల 21 నుంచి ఎన్నికల ప్రక్రియ ప్రారంభం కానుంది.

# విశాఖలో వేలాది కుటుంబాలకు
# ఇంటిపై పూర్తి హక్కు:

## 28,445 కుటుంబాలకు ఇళ్ల పట్టాలు

- పేదలకు ఇళ్లపై పూర్తి హక్కులు
- 11 మండలాల్లో స్థలాల క్రమబద్ధీకరణ
- రూ.8,874 కోట్ల విలువైన భూములు
- 19,33,853 చదరపు గజాల స్థలాలు
- పట్టాతో విలువైన ఆస్తి, భవిష్యత్తుకు భద్రత
- పిల్లలకు వారసత్వ సంపద లభిస్తుందని సీఎం వెల్లడి
- దశాబ్దాల ఎదురుచూపులకు ముగింపు



హైదరాబాద్: రాష్ట్రంలో పేదలకు కలగా ఉన్న సొంతిల్లు.. ఇక శాశ్వత హక్కుగా మారుతోందని సీఎం చంద్రబాబు అన్నారు. దశాబ్దాలుగా ప్రభుత్వ స్థలాల్లో నివసిస్తున్న వేలాది పేద కుటుంబాలకు పూర్తి హక్కులు కల్పిస్తున్నామని చెప్పారు. శనివారం విశాఖలో 28,445 కుటుంబాలకు ఇళ్ల పట్టాలు అందిస్తున్నామని.. 11 మండలాల పరిధిలో రూ. 8,874 కోట్ల విలువైన 19,33,853 చదరపు గజాల స్థలాలను క్రమబద్ధీకరిస్తున్నామన్నారు. ఈ మేరకు 'ఎక్స్'లో సీఎం పోస్ట్ చేశారు."ఇది కేవలం పట్టాల పంపిణీ కార్యక్రమం కాదు. 28 వేల కుటుంబాలకు వారి నివాసాలపై పూర్తి హక్కు కల్పించే చరిత్రాత్మక సందర్భం. ఈ పట్టాతో ప్రతి కుటుంబానికి ఒక విలువైన ఆస్తి దక్కుతుంది.. భవిష్యత్తుకు భద్రత కలుగుతుంది.. బిడ్డలకు వారసత్వ సంపద లభిస్తుంది.. ఆత్మగౌరవం, భరోసా దక్కుతుంది. దశాబ్దాలుగా నివసిస్తున్న ఇంటిపై హక్కు కోసం ఎదురుచూసిన ప్రతి కుటుంబంలో ఆనందం చూడటమే మా ప్రభుత్వానికి నిజమైన సంతృప్తి. సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు, సాగునీటి ప్రాజెక్టులు, పెట్టుబడులు, ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పిస్తూ ప్రజల కోసం రోజుకో ముందడుగు వేస్తున్నాం. ప్రజల కలలకు రెక్కలు తొడుగుతున్నాం. ప్రపంచస్థాయి నగరంగా మారుతున్న విశాఖలో సామాన్య కుటుంబాలకు భరోసాను కల్పిస్తున్నాం.

# సంపాదకీయం

## సామాన్యుల సింహ దాహాలు!!

మహారాష్ట్ర ఫుడ్ అండ్ డ్రగ్ అడ్మినిస్ట్రేషన్ (ఎఫ్‌డీఏ) విభాగం ఇటీవల ఇస్కాన్ (కృష్ణ చైతన్య ఉద్యమ సంస్థ) నిర్వహించే ఈటరీ (మెస్‌లు, టిఫిన్ సెంటర్లు, హోటళ్లు మొదలైనవి)లపై దృష్టి పెట్టింది. ఇస్కాన్ కేవలం ఒక సంస్థ మాత్రమే కాదు. అదొక అంతర్జాతీయ మత, ఆధ్యాత్మిక ఉద్యమం. లక్షలాది అనుయాయులు ఉన్న ఉద్యమమది. అయితే ఎఫ్‌డీఏ కమిషనర్ తుకారామ్ ముండే లక్ష్యం స్పష్టంగా ఉన్నది: ఆహార కల్తీని నిరోధించడం. ఆయన దృష్టిలో ఎవరూ చట్టం కంటే ఉన్నతులు కాదు. ఇస్కాన్ సైతం అందుకు మినహాయింపు కాదు. అందుకే ఆ సంస్థ నిర్వహించే ఈటరీలపై దాడులు. ఎఫ్‌డీఏ కమిషనర్‌గా తుకారామ్ ముండే బాధ్యతలు చేపట్టిన 100 రోజుల్లో వెలుగులోకి వచ్చిన ఆహార కల్తీ ఉదంతాలు, అంతకు ముందు 18 నెలల్లో బహిర్గతమైన అటువంటి మొత్తం ఉదంతాల కంటే చాలా చాలా అధికంగా ఉన్నాయి.

మరి ప్రజలు ముండేను ఒక సింహంలా భావిస్తుండడంలో ఆశ్చర్యమేముంది? ఒక సూపర్--కాప్ కథ ఆధారంగా రూపొందిన బాలీవుడ్ సినిమా 'సింఘమ్' ప్రేరణతో ముండేను ఒక నిజ జీవిత సింహం అని ప్రజలు పిలుస్తున్నారు. వినియోగదారుల ఆరోగ్యానికి హాని చేసే కల్తీ ఆహారపదార్థాల విక్రయాన్ని అరికట్టేందుకు ఆయన చేపట్టిన చర్యల పట్ల ప్రజల ప్రతిస్పందనలో ఒక నిజం వెల్లడయింది. నిబంధనలు సరిగా పాటించని వ్యాపార సంస్థలు లైసెన్స్‌లు కోల్పోతామేమోనని భయపడుతున్నాయి. చట్టం తమకు సహాయకారిగా ఉన్నదనే ఆశాభావం ప్రజల్లో నిండుగా ఉదయించింది. ప్రభుత్వం ఎప్పుడో అడగవలసిన ప్రశ్నను ఒక అధికారి ఎట్టకేలకు అడుగుతున్నాడని వారు భావిస్తున్నారు: అసలు మీరు మాకు ఎటువంటి ఆహారాన్ని అందిస్తున్నారు?

అనునిత్యం ఫలహారాలు, భోజనాలు ఇంటిలో కాక బయట హోటళ్లలో చేసేందుకు మనం అలవాటు పడిపోయిన రోజులివి. మిఠాయిలు, మాంసాహార వంటకాలకు ఆన్‌లైన్ ఆర్డర్లు ఇవ్వడానికి మనం బాగా అలవాటుపడిపోయాం. అవి భద్రమైనవని మనం విశ్వసిస్తున్నాం, నిరభ్యంతరకరంగా భుజిస్తున్నాం. అయితే ముండే నేతృత్వంలో ఎఫ్‌డీఏ సిబ్బంది నిర్వహిస్తున్న దాడుల్లో ఆహార భద్రతా నిబంధనలు ఎంతగా ఉల్లంఘనకు గురవుతున్నాయో దిగ్భ్రాంతికరంగా తేటతెల్లమవుతోంది. చట్టాలు లేకపోవడం వల్లనా ఈ పరిస్థితి? కాదు. చట్టాలు ఉన్నాయి. వాటిని అమలుపరచకపోవడమే అసలు సమస్య. మరి చట్టాలను అమలుపరుస్తున్న తుకారామ్ ముండే ప్రజలకు ప్రేమాస్పదుడు కావడంలో ఆశ్చర్యమేముంది?

ఆయన ఒక అసాధారణ వ్యక్తిగా కనిపిస్తున్నారు. నిబంధనలను సాధారణంగా వక్రీకరించే లేదా పూర్తిగా ఎంపిక చేసిన వాటిని మాత్రమే అమలుపరిచే, అసలు పూర్తిగా ఉపేక్షించే వ్యవస్థలో నిర్భయంగా చట్టాలను ఉపయోగించి సత్పరిపాలనను అందిస్తున్న అధికారి ఒక విప్లవశీలిగా కన్పించడం కద్దు. ముండే విషయంలో జరిగింది ఇదే. తన విధ్యుక్త ధర్మాన్ని నిర్వర్తిస్తున్న అధికారిని ఒక సూపర్ హీరోగా ఎందుకు భావిస్తున్నారు? ముండేకు అత్యున్నతస్థాయి అధికారాలు లేవు. అయినా తన పరిమిత అధికారాల వినియోగంతోనే సింహంగా పేరు పొందారు. పెద్ద మనుషులుగా చలామణీ అవుతున్నవారు వ్యవస్థలోని లోపాలను వాడుకుని తప్పించుకోవడాన్ని నిత్యం చూస్తున్న ప్రజలకు చట్టోల్లంఘనలను ఉపేక్షించని అధికారి ఒక హీరోలా కనిపించడం అసహజమేమీ కాదు. ప్రజా శ్రేయస్సుకై స్వార్థపర శక్తులను ఎదుర్కోవడం ముండేకు ఇదే కొత్త కాదు. తన ఉద్యోగ జీవితం ఆరంభం నుంచీ ఆయన ఈ ధర్మ మార్గంలోనే నడుస్తున్నారు. ఎప్పుడూ ఎక్కడా రాజీపడకపోవడం వల్లే 21 సంవత్సరాల ఉద్యోగ జీవితంలో 25సార్లు బదిలీ అయ్యారు!

ఒక అధికారి తన బాధ్యతల నిర్వహణలో ఎదురయ్యే సంక్లిష్ట పరిస్థితులను సమర్థంగా ఎదుర్కొని ఉద్యోగ సోపానాలను అధిరోహించగలడు. అయితే ఉద్యోగ విధులు నిర్వర్తించడంలో అనివార్యంగా తీసుకోవల్సిన ప్రతి నిర్ణయం విషయంలోనూ దాని పర్యవసానాలు ఎలా ఉంటాయోనని ముందుగా బాగా ఆలోచించవలసిన అగత్యమున్న వ్యవస్థలో నిజాయితీపరుడైన అధికారి మనుగడ సాగించగలగడం చాలా కష్టం. తాను తీసుకోబోయే నిర్ణయంతో ఎవరు ఆశాభంగం చెందుతారు? ఒక రాజకీయవేత్త ఆక్షేపణ తెలుపుతాడా? ధనబలం దండిగా ఉన్న వ్యాపారవేత్త ఎవరైనా అసంతృప్తితో ఫోన్ చేస్తాడా? ఏదైనా ఒక మత వర్గం వారు నిరసనకు దిగుతారా? పలుకుబడి ఉన్న వ్యక్తులు ఉన్నత స్థాయిలో తమకు ఉన్న సంబంధాలను ఆ నిర్ణయానికి వ్యతిరేకంగా ఉపయోగించుకుంటారా? అసలు నిర్ణయాన్ని పూర్తిగా అమలుపరచకముందే బదిలీ ఉత్తర్వు వస్తుందేమో?! ఇటువంటి ప్రశ్నలు, సందేహాలతో సతమతమవ్వక తప్పని పరిస్థితులలో ఏ అధికారి అయినా దీక్షాదక్షతలతో ఎలా వ్యవహరించగలడు?

ప్రభుత్వ వ్యవస్థలు తమ స్వతంత్రతను క్రమంగా కోల్పోతున్నాయి. ఎందుకని? ప్రతి ప్రభుత్వాధికారీ అవినీతిపరుడు అయినందువల్లకాదు. అలా భావించడం ఒక మూస పద్ధతిలో ఆలోచించడమే అవుతుంది. స్వతంత్ర నిర్ణయాలు తీసుకునేవారిని శిక్షిస్తూ, చెప్పినట్లు చేసేవారిని అందలాలు ఎక్కిస్తున్న ఒక వ్యవస్థ సంబంధిత వ్యక్తులందరికీ ఒక శక్తిమంతమైన సందేశాన్ని పంపుతున్నది. 'స్వతంత్రంగా వ్యవహరించి అపాయాన్ని కొనితెచ్చుకోవద్దు' అని ఒక తీవ్ర హెచ్చరిక చేస్తున్నది. ప్రభుత్వ వ్యవస్థలో తరచూ అతి సులువుగా చేయగలిగే పని... అసలు ఏమీ చేయకపోవడమే. కష్టమైన పని ఏమిటంటే... చేయవలసిన పని చేయడమే!

చేయవలసిన పని చేస్తున్నాడు కాబట్టే తుకారామ్ ముండేను ప్రజలు మౌనంగా మెచ్చుకుంటున్నారు. ఆయనకు మద్దతుగా ఒక పెద్ద రాజకీయ ఉద్యమానికి వారు ఉపక్రమించలేదు. ఇది గమనార్హం. తుకారామ్‌కు మరొక ఉన్నత బాధ్యతను అప్పగించాలని ఎవరూ డిమాండ్ చేయడం లేదు. అయితే ముండే నిర్వహిస్తున్న ప్రతి తనిఖీకి సంబంధించిన ఫొటోలు, వీడియోలు ప్రచారంలోకి వచ్చినప్పుడు, పేరు ప్రతిష్ఠలు ఉన్న ఒక సంస్థను ఆయన ప్రశ్నించినప్పుడు ప్రజలు ప్రతిస్పందిస్తున్నారు. వారిలో నిబిడీకృతంగా ఉన్న ధర్మాగ్రహం పురిగొల్పిన ప్రతిస్పందన అది, సందేహం లేదు.

అవును, ఎట్టకేలకు ఎవరో ఒకరు ఏదో ఒకటి చేస్తున్నారు. భారతీయులు నియమ నిబంధనలను స్వతహాగా ఇష్టపడరని కాదు. వాటి అమలులో పక్షపాతాన్ని వారు కచ్చితంగా ఇష్టపడరు. ఈ సంస్థ ఎవరిది? ఎవరికి ఎవరు తెలుసు? ఆ సంస్థకు ఎంత పలుకుబడి ఉంది? దానిపై చర్య తీసుకుంటే ఏ రాజకీయపక్షం లేదా మత సమూహం అది తమకు వ్యతిరేకంగా తీసుకున్నదేనని నొచ్చుకుంటుంది? అన్న ప్రశ్నలే తలెత్తకూడదు. చట్టం అర్థవంతంగా ఉండాలంటే దానిని నిష్పాక్షికంగా అమలుపరచాలి. అందరికీ సమానంగా వర్తింపజేయాలి.

ఇదే తుకారామ్ ముండే సంచలనశీలత నిజమైన పాఠం. ఆయన తన బాధ్యతల నిర్వహణలో ఒక సింహంలా వ్యవహరిస్తున్నారని ప్రజలు భావిస్తున్నారు. 'నిజ జీవిత సింహం' అని ఆయనను పిలుస్తున్నారు. అయితే ఈ ప్రశంసే ఆయన కథలో ఆశ్చర్యకరమైన విషయం కాదు. అసలు ఆశ్చర్యకరమైన విషయమేమిటంటే-- అలాంటి వ్యక్తులే అన్ని అధికార స్థానాలలో ఉండాలని ప్రజలు ఎంతగానో పరితపిస్తుండడమే. ఆహార భద్రత అనేది తుకారామ్ ముండే ఎఫ్‌డీఏ ప్రధానాధికారిగా ఉండడంపై ఆధారపడి ఉండకూడదు. రెస్టారెంట్లు శుచి, శుభ్రత ఉన్న ఆహారాన్ని అందించడమనేది ఒక నిర్దిష్ట అధికారి దాడులు, తనిఖీలు చేస్తున్నాడనే విషయంపై ఆధారపడి ఉండకూడదు. కఠిన వైఖరితో వ్యవహరించే అధికారి ఉన్నప్పుడు మాత్రమే ఆహార కల్తీదారులు భయపడడం జరగకూడదు. ఆ అధికారి బదిలీ అయిన తరువాత కూడా వ్యవస్థ సక్రమంగా పనిచేయాలి. ఇదే ఒక హీరోకు, ఒక వ్యవస్థకు మధ్య వ్యత్యాసం. హీరో ఒక నిర్దిష్ట సమయం లేదా సందర్భంలో మాత్రమే పరిస్థితులను మార్చగలడు. వ్యవస్థ అనేది నిరంతరం నడుస్తుంది. సదా ప్రజాహితంగా నడుస్తుండాలి. అటువంటి వ్యవస్థ ప్రజల దైనిక జీవితాన్ని మెరుగ్గా మార్చివేయగలదు. మన వ్యవస్థలు లేదా సంస్థలు సదా సక్రమంగా పనిచేస్తూ ప్రజల విశ్వసనీయతను పొందగలిగే దాకా ముండే లాంటి వ్యక్తులు అమితంగా ప్రాధాన్యం పొందడమనేది కొనసాగుతూనే ఉంటుంది. తుకారామ్ ముండే తానేదో మానవాతీత కార్యాన్ని నిర్వహిస్తున్నట్టు ఏ కోశానా భావించరు. తన విధ్యుక్త ధర్మాన్ని నిర్వహిస్తున్నట్టు మాత్రమే చెబుతారు. మరి ప్రతి ప్రభుత్వోద్యోగి కూడా ఎలాంటి ఆర్భాటాలు లేకుండా, పక్షపాతానికి తావివ్వకుండా, తన పై అధికారులకు భయపడకుండా తన విధులను తాను నిర్వహిస్తే మన ప్రభుత్వ వ్యవస్థల్లోను, సమాజంలోను పరిస్థితులు ఎలా ఉంటాయో ఆలోచించండి. మన దేశంలో చట్టాలు, విధానాలు, పథకాలు, కమిటీలకు కొరత లేదు. అయితే వాటిని సరిగ్గా అమలుపరచకపోవడమే దేశం అనునిత్యం ఎదుర్కొంటున్న ఒక పెద్ద సమస్య. ప్రభుత్వ సిబ్బంది తమ విధులను నిజాయితీగా స్వచ్ఛందంగా స్వతంత్రంగా నిర్వహిస్తే ఎలా ఉంటుందో కదా. భారతదేశ పాలనా సంక్షోభం గణనీయంగా తగ్గుతుంది, సందేహం లేదు. ఇదే జరిగితే తుకారామ్ ముండే లాంటి నిజ జీవిత సింహాలను అన్వేషించవలసిన అవసరం మనకు ఉండదు. ఎందుకంటే

## తెలంగాణపై తీవ్రంగా ఎల్ నినో ఎఫెక్ట్..

## తాగు నీటికే తొలి ప్రాధాన్యత:

మొదటిపేజీ తరువాయి

"ఎల్ నినో వల్ల వర్షాలు పడక రాష్ట్రంలోని రిజర్వాయర్లలో నీటి నిల్వ తగ్గింది. గతేడాది ఇదే సమాయనికి శ్రీశైలంలో 153 టీఎంసీలు ఉన్నాయి. ఇప్పుడు శ్రీశైలం ప్రాజెక్టులో కేవలం 61 టీఎంసీలే ఉన్నాయి. నాగార్జున సాగర్?లో గతేడాది 174 టీఎంసీలు ఉంటే.. ఇప్పుడు 44 టీఎంసీలే ఉన్నాయి. శ్రీరామ్ సాగర్?లో గతేడాదితో పోలిస్తే 34 టీఎంసీలు తక్కువగా ఉన్నాయి. గత ఏడాది ఈ సమయానికి కృష్ణా గోదావరి బేసిన్‌లో 500 టీఎంసీల నీరుంటే, ఇప్పుడు 240 టీఎంసీల నీరే ఉంది.. గత ఏడాదికన్నా సగానికి నీరు తగ్గిపోయింది" అని తెలిపారు.

### తాగు నీటి అవసరాలకే తొలి ప్రాధాన్యం:

ఎల్ నినో పరిస్థితుల దృష్ట్యా సాగు నీటికే ప్రభుత్వం తొలి ప్రాధాన్యత ఇస్తోందని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. తాగు నీటి అవసరాలు తీరాకే సాగు నీరు విడుదల చేస్తామని స్పష్టం చేశారు. నీరు తక్కువగా ఉన్న కొన్ని ప్రాజెక్టుల నుంచి విడుదల వాయిదా వేశామన్నారు. పంట కీలక దశలో ఉన్నప్పుడు నీరు అందకపోతే రైతులకు నష్టం జరుగుతుందని అన్నారు. కృష్ణా, గోదావరి పరివాహక ప్రాంతాల్లో స్థానిక ఆయకట్టు 48.55 లక్షల ఎకరాలు అని తెలిపారు.

ఎల్ నిన్ పరిస్థితుల దృష్ట్యా ఆరుతడి పంటలు పరశీలించాలని రైతులకు తెలియజేశామన్నారు. ప్రాజెక్టులో నీటి నిల్వ పరిస్థితులను శివమ్ కమిటీ పరిశీలిస్తోంది. రైతులకు ముందుగానే వాస్తవాలు తెలియజేస్తున్నామని చెప్పారు. జలాశయాల్లో నీటి నిల్వను ప్రతి మంగళవారం రైతులకు తెలియజేస్తున్నామని తెలిపారు.

### యాసంగి సాగుకు ఇప్పటి నుంచే ప్రణాళికలు:

ఎల్ నినో పరిస్థితుల దృష్ట్యా యాసంగి సాగుకు ఇప్పటి నుంచే ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. నీటిని పొదుపుగా వాడే సాగు పద్దతులను వేగవంతం చేస్తున్నామని చెప్పారు. నీటి ప్రవాహం పెరిగితే విడుదలకు ప్రణాళికను మారుస్తామని పేర్కొన్నారు. రైతులు పంటలు వేసే ముంద నీటి నిల్వల గురించి తెలుసుకోవాలని సూచించారు.

## హైకోర్టు తీర్పు..

## కాంగ్రెస్ పార్టీకి చెంపదెబ్బ:

మొదటిపేజీ తరువాయి

మిగిలిన 8 మందిపైనా అనర్హత వేటు పడేవరకు పోరాటం కొనసాగిస్తాం. ఖైరతాబాద్ ఉపఎన్నికలో బీఆర్ఎస్ పార్టీ జెండా ఎగురవేస్తుంది. అధికారం ఉందని విర్రవీగితే ఎదురుదెబ్బలు తప్పవు. ఫిరాయింపు ఎమ్మెల్యేలు ఏ పార్టీలో ఉన్నారో చెప్పుకోలేని పరిస్థితి" అని కౌశిక్‌రెడ్డి వ్యాఖ్యానించారు.

## రేవంత్.. మా ఆస్తులు తీసుకుని రూ.వెయ్యి కోట్లు ఇవ్వండి: కేటీఆర్

మొదటిపేజీ తరువాయి

హైదరాబాద్: బీఆర్ఎస్ నాయకత్వాన్ని ఇబ్బంది పెట్టాలనేదే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని మాజీ మంత్రి కేటీఆర్ అన్నారు. మ్యానిఫెస్టో అమలుపై కాకుండా బీఆర్ఎస్ నేతలను టార్గెట్ చేశారని ఆరోపించారు. ఫార్ములా ఈ-రేస్ కేసులో నాంపల్లి ఏసీబీ ప్రత్యేక కోర్టులో విచారణకు హాజరైన అనంతరం మీడియాతో కేటీఆర్ మాట్లాడారు.

"కేసీఆర్ కుటుంబం రూ.లక్ష కోట్లు కొల్లగొట్టినట్లు సీఎం రేవంత్‌రెడ్డి (=వఝుత్ష్ర =వ౧౧౧) ఆరోపణలు చేశారు. ఆయనకు ఆఫర్ ఇస్తున్నా.. మా ఆస్తులు తీసుకుని రూ.వెయ్యి కోట్లు ఇవ్వండి. ఎక్కడ సంతకం పెట్టమంటే అక్కడ పెడతా. రూ.లక్ష కోట్లలో మిగిలిన రూ.99 వేల కోట్లతో పథకాలు అమలు చేయండి. పెట్టుబడులు తెచ్చేందుకు ప్రయత్నిస్తే మాపై కేసులు పెట్టారు. హైదరాబాద్‌కు 70 కి.మీ దూరంలో అప్పట్లో ఎకరా రూ.5లక్షల చొప్పున కేసీఆర్ భూమి కొన్నారు. వెయ్యి ఎకరాలు ఆయన దోచుకున్నట్లు గతంలో అసత్య ప్రచారం చేశారు. ఇటీవల 67 ఎకరాలే ఉన్నట్లు అసెంబ్లీలో రేవంతే చెప్పారు. ఎన్ని కేసులు పెడతారో పెట్టుకోండి.. ఏం చేయలేరు" అని కేటీఆర్ అన్నారు.

## కేసీఆర్ ఫామ్‌హౌస్ పరిసరాల్లో రెండోరోజు ముగిసిన సర్వే



ఎర్రవల్లి: సిద్దిపేట జిల్లా మర్కూక్ మండలం ఎర్రవల్లి(లోని మాజీ సీఎం కేసీఆర్ ఫామ్‌హౌస్ పరిసర భూముల్లో రెండో రోజు క్షేత్ర స్థాయి సర్వే జరిగింది. ఎర్రవల్లి, వెంకటాపూర్, వరదరాజపూర్ గ్రామాల సరిహద్దులో 325 సర్వే నెంబరులోని 388 ఎకరాల భూములకు సంబంధించి సర్వే చేశారు. గురువారం.. మూడు గ్రామాల సరిహద్దు భూములను గుర్తించిన అధికారులు మార్కింగ్ చేశారు. సర్వే నెం. 325లోని 388 ఎకరాల భూములపై ఆరా తీసి.. సర్వే నెంబర్లు, గతంలో రైతుల పేర్లపై వివరాలు సేకరించారు. ఏడీ సుదర్శన్ రాథోడ్, డీఐ సేవియ నాయక్ ఆధ్వర్యంలో నాలుగు ప్రత్యేక బృందాలు సర్వే ప్రక్రియ చేపట్టాయి. ప్రస్తుత రెవెన్యూ రికార్డులపై దృష్టి సారించిన అధికారులు.. వివరాలను నివేదిక రూపంలో సిద్ధం చేస్తున్నారు.

## 22ఏ సమస్యల పరిష్కారానికి హైలెవల్ కమిటీ ఏర్పాటు

హైదరాబాద్: 22ఏ భూముల సమస్యల పరిష్కారానికి తెలంగాణ ప్రభుత్వం హైలెవల్ కమిటీని ఏర్పాటు చేసింది. ముగ్గురు అధికారులతో దీన్ని నియమించింది. కమిటీ ఛైర్మన్‌గా సీసీఎల్ఏ కమిషనర్, సభ్యులుగా న్యాయశాఖ కార్యదర్శి, స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ ఐజీ ఉంటారు.

## మైనర్‌పై గ్యాంగ్‌రేప్..

## మృతదేహాన్ని పీక్కుతిన్న కుక్కలు

మొదటిపేజీ తరువాయి

తర్వాత ఆమెను కత్తితో పొడిచి చంపేసి, పొలాల్లోకి విసిరేశారని వెల్లడించారు. ఉత్తర దిల్లీలోని స్వరూప్ నగర్ ప్రాంతంలో సెప్టెంబర్ 13న మృతదేహాన్ని గుర్తించారు. మొదట అది అమ్మాయిదో, అబ్బాయిదో గుర్తించలేని విధంగా కుళ్లిపోయిన స్థితిలో కనిపించింది. ఒక చేయి శరీరం నుంచి వేరు పడిందని.. శరీర భాగాలను కుక్కలు పీక్కుతిన్నట్లు అధికారులు ప్రాథమికంగా వెల్లడించారు.

### యూట్యూబర్ వైష్ణవి భర్త దారుణ హత్య

ఆ బాలిక ఇంటి నుంచి వెళ్లి రోజులు గడుస్తున్నా.. కుటుంబ సభ్యులనుంచి ఎలాంటి ఫిర్యాదు అందకపోవడం గమనార్హం. ఆమె తరచుగా ఇంటినుంచి బయటకు వెళ్లి, రోజుల తరబడి రాదని కుటుంబ సభ్యులు చెప్పినట్లు పోలీసులు వెల్లడించారు. స్థానికులు అందించిన సమాచారం ఆధారంగా మృతదేహం ఉన్న ప్రాంతానికి పోలీసులు వెళ్లారు. పోక్సోయాక్ట్ కింద కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నారు (ణవశ్రీష్ట్రఱ ష్ఖుఅస్త్రతీఖుజూవ ఎబతీ౨వతీ). సమీపంలోని సీసీటీవీ ఫుటేజీని విశ్లేషించగా.. ఒక దగ్గర టెంపోను గుర్తించారు. దాని ఆధారంగా నలుగురు నిందితులను అదుపులోకి తీసుకున్నారు. వారిలో ముగ్గురు మైనర్లు. వారి నుంచి కత్తులను స్వాధీనం చేసుకున్నారు. అసలు ఆరోజు ఏం జరిగిందనే దానిపై పోలీసులు పూర్తి ఆధారాలు సేకరిస్తున్నారు.

## ఓటు చోరీ.. ప్రభుత్వం చోరీ..

మొదటిపేజీ తరువాయి

భాజపా, కేంద్ర ఎన్నికల సంఘంపై కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ తీవ్ర విమర్శలు చేశారు. పశ్చిమ బెంగాల్‌లో జరగనున్న ఉప ఎన్నికల్లో టీఎంసీ గ్రూప్‌లు.. ఆ పార్టీ పేరు, ఎన్నికల గుర్తును వాడకుండా ఈసీ ఇచ్చిన ఆదేశాలను తప్పుబట్టారు. ప్రజా తీర్పును రక్షించడమే ఎన్నికల సంఘం బాధ్యత అన్నారు. కానీ దానికి వ్యతిరేకంగా అది ప్రజల తీర్పును తారుమారు చేసే శక్తులకు సహకరిస్తోందని దుయ్యబట్టారు. పార్టీలను విడగొట్టి.. ఎన్నికల గుర్తును లాక్కోవడం ఈసీ, భాజపాలకు అలవాటైపోయిందన్నారు.

'మొదట శివసేన, ఆ తర్వాత ఎన్సీపీ.. ఇప్పుడు తృణమూల్ కాంగ్రెస్ . ప్రతిసారీ ఇదే పద్ధతి. ఒక పార్టీని చీల్చడానికి భాజపా, ఎన్నికల సంఘం (జుజ) చేతులు కలుపుతాయి. ఆ తర్వాత దాని ఎన్నికల గుర్తును లాగేసుకుంటాయి. ఒక పార్టీ మొత్తాన్నే దొంగలించగలిగినప్పుడు, కోట్లాది మంది భారతీయుల ఓట్లను కూడా చోరీ చేయడంలో ఆశ్చర్యం లేదు. ఓటు దొంగలు, ప్రభుత్వ దొంగలు.. ఇప్పుడు పార్టీల దొంగలుగా మారారు. ఈ చర్యలు మన ప్రజాస్వామ్య పతనానికి చిహ్నాలుగా మారాయి. పార్టీని కాపాడుకోవాలనే ఈ పోరాటం కేవలం మమతా బెనర్జీది మాత్రమే కాదు. ఇది స్వేచ్ఛాయుత, నిష్పక్షపాత ఎన్నికలు కోరుకునే ప్రతి రాజకీయ పార్టీ, ప్రతి ఓటరు పోరాటం' అని రాహుల్ గాంధీ పేర్కొన్నారు.

## పుట్టిన బిడ్డకు బంగారు ఉంగరం..

మొదటిపేజీ తరువాయి

జూన్ 22 నుంచి పుట్టిన ప్రతి చిన్నారికీ ఈ పథకాన్ని వర్తింపజేయనున్నారు. ఇప్పటికే 1.28 లక్షల ఉంగరాలను ప్రభుత్వం సిద్ధం చేసినట్లు సమాచారం.

అయితే, ఉప ఎన్నికలు జరగనున్న మదురాంతకం, ధారాపురం నియోజకవర్గాల్లో మాత్రం ఈ పథకం అమలుకు తాత్కాలిక బ్రేక్ పడనుంది. ఉచిత అల్పాహార పథకం విస్తరణకు మాత్రమే ఎన్నికల సంఘం నుంచి రాష్ట్ర ప్రభుత్వం అనుమతి పొందిందని, బంగారు ఉంగరం పథకానికి అనుమతి లేదని ఈసీ వర్గాలు తెలిపాయి. ప్రభుత్వ వర్గాల ప్రకారం తమిళనాడులో ఏటా 7.8 లక్షల జననాలు నమోదవుతాయి. వాటిలో దాదాపు 4.2 లక్షల మంది ప్రభుత్వ ఆస్పత్రుల్లో జన్మించినవారే. వారందరికీ ఈ పథకాన్ని వర్తింపజేయనున్నారు.

## దుగరాజపట్నంలో గ్రీన్‌ఫీల్డ్ షిప్‌యార్డ్..

మొదటిపేజీ తరువాయి

అమరావతి: దుగరాజపట్నంలో గ్రీన్‌ఫీల్డ్ షిప్‌యార్డ్ ఏర్పాటుకు మజగాన్ డాక్ షిప్‌బిల్డర్స్ లిమిటెడ్ (ఎండీఎల్)తో రాష్ట్ర ప్రభుత్వం కీలక ఒప్పందం కుదుర్చుకుంది. సీఎం చంద్రబాబు (జష్ట్రఋఅనతీఋఝఎబ) సమక్షంలో ఎంవోయూ జరిగింది. షిప్‌యార్డ్ కోసం వచ్చే ఐదేళ్లలో ఎండీఎల్ రూ.15వేల కోట్ల పెట్టుబడి పెట్టనుంది. దీని ద్వారా ప్రత్యక్షంగా, పరోక్షంగా 45వేల మందికి ఉపాధి అవకాశాలు లభించనున్నాయి.

ఏటా 12 లక్షల టన్నుల భారీ నౌకల నిర్మాణ సామర్థ్యంతో షిప్‌యార్డ్ నిర్మాణం చేపట్టనున్నారు. ట్యాంకర్లు, బల్క్ క్యారియర్లు, కంటైనర్లు, ఎల్ఎన్‌జీ నౌకల నిర్మాణానికి సన్నాహాలు చేస్తున్నారు. దేశీయ అవసరాలతో పాటు అంతర్జాతీయ మార్కెట్ల కోసం నౌకల నిర్మాణం జరగనుంది. షిప్ బిల్డింగ్‌తో పాటు అనుబంధ మెరైన్ ఇంజినీరింగ్, లాజిస్టిక్స్ తదితర రంగాల్లో పెద్దఎత్తున ఉపాధి, పెట్టుబడులు వచ్చే అవకాశం ఉంది. ఈ కార్యక్రమంలో మంత్రి బీసీ జనార్దన్‌రెడ్డి, ఏపీ మారిటైమ్ బోర్డు ఛైర్మన్ దామచర్ల సత్య, ఎండీఎల్ సీఎండీ జగన్‌మోహన్, విశాఖపట్నం పోర్ట్ అథారిటీ ఛైర్మన్ జస్మీత్‌సింగ్ బింద్రా, ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## ఆర్టీసీలో గుర్తింపు సంఘం ఎన్నికల షెడ్యూల్ విడుదల

మొదటిపేజీ తరువాయి

గుర్తింపు ఇలా..: ఆర్టీసీలో అనేక కార్మిక సంఘాలు ఉన్నప్పటికీ ఎన్నికల్లో గెలిచిన సంఘాలనే గుర్తింపు సంఘంగా పరిగణిస్తారు. ఈ గుర్తింపు సంఘాలు రీజియన్, రాష్ట్రస్థాయిలో ఉంటాయి. రెండింటికీ వేర్వేరు బ్యాలెట్ పత్రాలతో ఎన్నికలు నిర్వహిస్తారు. కార్మికుల వేతనాలు, బోనస్‌లు, డీఏలు, సర్వీస్ నిబంధనలు తదితర సమస్యలపై సంస్థ యాజమాన్యం ప్రభుత్వంతో చర్చలు జరిపే చట్టబద్ధమైన హక్కు ఈ సంఘానికే ఉంటుంది. కార్మికుల తరఫున ఒప్పందాలు చేసుకోవడంలోనూ గుర్తింపు సంఘం కీలకంగా వ్యవహరిస్తోంది. రీజియన్‌లో పనిచేసే అధికారి స్థాయి మినహా మిగిలిన ఆర్టీసీ ఉద్యోగులు, కార్మికులందరికీ ఓటు హక్కు ఉంటుంది. 2018లో ఈ ఎన్నికలు జరగాల్సి ఉండగా అప్పటి ప్రభుత్వం నిర్వహించలేదు.

## సుప్రీంకోర్టుకు వెళ్లే ఆలోచనలేదు: దానం నాగేందర్

హైదరాబాద్: అనర్హత వేటు వేస్తూ తెలంగాణ హైకోర్టు ఇచ్చిన తీర్పుపై దానం నాగేందర్ స్పందించారు. న్యాయస్థానం తీర్పు అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. హైకోర్టు తీర్పును స్వాగతిస్తున్నా.. సుప్రీంకోర్టుకు వెళ్లే ఆలోచన లేదని తెలిపారు. "ప్రజా క్షేత్రంలో, ఎన్నికల్లోనే కొట్లాడుతాం. ఎన్నికల్లో పోరాడటం నాకు కొత్త కాదు. పోరాటాలు చేసే ఈ స్థాయికి వచ్చా. ఎన్నికలు వస్తే.. ప్రజా క్షేత్రంలో పోరాడుతా.. విజయం సాధిస్తా" అని దానం తెలిపారు.

# న్యాత నవీన్ ఆధ్వర్యంలో ఆది శ్రీనివాస్ జన్మదిన వేడుకలు

**– ప్రజల కష్టసుఖాల్లో అండగా నిలిచే ఆది శ్రీనివాస్ మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించాలని ఆకాంక్ష**

వేములవాడ / సెప్టెంబర్ 18 ప్రజాదివాస్

వేములవాడ నియోజకవర్గ శాసనసభ్యులు, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ జన్మదిన వేడుకలను వేములవాడ పట్టణంలో కాంగ్రెస్ శ్రేణులు, యూత్ కాంగ్రెస్ నాయకులు పండుగ వాతావరణంలో నిర్వహించారు. నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు న్యాత నవీన్ (లడ్డు) ఆధ్వర్యంలో ఈ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిధులు, వివిధ మండలాల నాయకులు, యూత్ కాంగ్రెస్ ప్రతినిధులు మరియు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. అందరి సమక్షంలో భారీ కేక్ కట్ చేసి తమ అభిమాన నాయకుడికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తూ మిఠాయిలు




తినిపించుకున్నారు. ఈ సందర్భంగా న్యాత నవీన్ మాట్లాడుతూ వేములవాడ నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో ముందుకు నడిపిస్తూ, ప్రజల కష్టసుఖాల్లో నిరంతరం అండగా నిలుస్తున్న ఆది శ్రీనివాస్ ప్రజాసేవలో మరిన్ని ఉన్నత స్థానాలకు చేరుకోవాలని ఆకాంక్షించారు. రాబోయే రోజుల్లో ఆయనకు మరిన్ని ఉన్నత పదవులు దక్కాలని కోరుకుంటూ, ఆయన నాయకత్వంలో నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కనికారపు రాకేష్, మాజీ కౌన్సిలర్ ఇప్పప్పుల అజయ్, నాయకులు నాగుల విష్ణు, పెంట స్వరణ్, మాజీ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు ధర్మపురి శ్రీనివాస్, యూత్ కాంగ్రెస్ జిల్లా కార్యదర్శులు సందెల శేష్ కుమార్, నక్క నవీన్, అర్బన్ యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు బొమ్మ తిరుపతి, చందుర్తి యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు ఆదిత్య రెడ్డిలతో పాటు అబ్బసాని దినేష్ గౌడ్, షేక్ ఇర్ఫాన్, అక్కి సునీల్, రజనీకాంత్, నరేష్, వినయ్, ఉదయ్, బడుగు శశి, మల్లారం రాజేందర్, ప్రకాష్, రోహిత్ మరియు కాంగ్రెస్ పార్టీ అనుబంధ సంఘాల నాయకులు, పెద్ద ఎత్తున కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# బాలల రక్షణకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలి పోక్సో చట్టంపై అవగాహన అవసరం



తంగళ్ళపల్లి మండల / సెప్టెంబర్ 18 ప్రజాదివాస్

బాలలపై లైంగిక నేరాలను అరికట్టడం, బాలల హక్కులను పరిరక్షించడంపై సమాజంలోని ప్రతి ఒక్కరికీ అవగాహన కలిగి ఉండటం ఎంతో అవసరమని లోక్ అదాలత్ సభ్యులు/న్యాయవాది శ్రీ. ఆడెపు వేణు అన్నారు. శుక్రవారం తంగళ్ళపల్లి మండల కేంద్రంలోని శ్రీ సరస్వతి ఇంగ్లీష్ మీడియం ఉన్నత పాఠశాలలో జిల్లా న్యాయ సేవాధికర సంస్థ అధ్యక్షురాలు, జిల్లా ప్రధాన న్యాయమూర్తి శ్రీమతి పి. నీరజ గారి ఆదేశాలతో సీనియర్ సివిల్ జడ్జి/కార్యదర్శి, ఋూూూ శ్రీ. పి. లక్ష్మణాచారి గారి సమన్వయంతో న్యాయ విజ్ఞాన సదస్సును నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పిల్లలకు సురక్షితమైన వాతావరణాన్ని కల్పించడం కోసం లైంగిక నేరాల నుంచి బాలల రక్షణ చట్టం--2012 (ౣతీశీవష్ఱశీఅ శీట జష్ట్రఱశ్రీఎతీవఅ టతీశీఎ ూవఞబఖశ్రీ ూటటవఅఎవం ూష్ఠ --ౣూజూూ) ను ప్రవేశ పెట్టడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో లోక్ అదాలత్ సభ్యులు చింతోజు భాస్కర్, పాఠశాల కరెస్పాండెంట్ శ్రీనివాస్, న్యాయవాదులు కుంట శ్రీనివాస్, గుర్రం ఆంజనేయులు, అరుణ, ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# నిబంధనలకు అనుగుణంగా పరిశ్రమలకు అనుమతి ఇవ్వాలి

**– జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్**
**– డీఐపీసీ- టీజీ ఐ పాస్, టీ ప్రైడ్ పై వివిధ శాఖల అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్ష**

రాజన్న సిరిసిల్ల జిల్లా / సెప్టెంబర్ 18 ప్రజాదివాస్

జిల్లాలో నూతన పరిశ్రమల ఏర్పాటుకు నిబంధనలకు అనుగుణంగా అనుమతులు ఇవ్వాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. డిస్ట్రిక్ట్ ఇండస్ట్రీస్ ప్రమోషన్ కమిటీ (డీఐపీసీ) సమావేశాన్ని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ అధ్యక్షతన జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలోని కాన్ఫరెన్స్ హాలులో పరిశ్రమల, ఆయా శాఖల ఉన్నతాధికారులతో శుక్రవారం నిర్వహించారు.







ముందుగా టీజీ ఐ పాస్, టీ ప్రైడ్ కింద ఎన్ని దరఖాస్తులు వచ్చాయి? అనుమతి కోసం ఎన్ని పెండింగ్ లో ఉన్నాయి?. ఏ ఏ కారణాలతో నిలిచిపోయాయో ఆయా శాఖల ఉన్నతాధికారులను అడిగి తెలుసుకున్నారు. టీజీ ఐ పాస్ కింద 44, టీ ప్రైడ్ కింద 83 దరఖాస్తులకు అనుమతులు జారీ అయ్యాయని అధికారులు జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్ళారు. జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ.. జిల్లాలో నూతన పరిశ్రమల ఏర్పాటుకు ఆయా శాఖల అధికారులు సమన్వయంతో అనుమతులు జారీ చేయాలని సూచించారు. సమావేశంలో జిల్లా పరిశ్రమల శాఖ అధికారి హనుమంతు, లీడ్ బ్యాంక్ మేనేజర్ రాజీవ్ కుమార్, స్టేట్ ఫైనాన్స్ కమిషన్ బీఎం అనిల్ కుమార్, జిల్లా గిరిజన సంక్షేమ శాఖ అధికారి సంగీత, ఈడీ ఎస్సీ కార్పొరేషన్ స్వప్న, కమర్షియల్ ట్యాక్స్ అధికారి కిరణ్, జిల్లా రవాణా శాఖ అధికారి శ్రీనివాస్, ఎన్ పీడీసీఎల్, టీజీఐఐసీ, పీసీబీ అధికారులు శ్రీనివాస్, విక్రమ్, కనకజ్యోతి, డీటీసీ పీఓ అన్సార్ తదితరులు పాల్గొన్నారు.

# అక్టోబర్ 4న ఐ ఆర్ సీ ఎస్ మేనేజింగ్ కమిటీ ఎన్నికలు

**– 24వ తేదీన నామినేషన్ల స్వీకరణ**
**– జిల్లా ప్రెసిడెంట్, జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్**

రాజన్న సిరిసిల్ల జిల్లా / సెప్టెంబర్ 18 ప్రజాదివాస్



అక్టోబర్ 4వ తేదీన ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ (ఐఆర్ సీ ఎస్) మేనేజింగ్ కమిటీ ఎన్నికలు రాజన్నసిరిసిల్ల జిల్లా కేంద్రంలోని జిల్లా సమాఖ్య భవనంలో నిర్వహించనున్నట్లు జిల్లా ప్రెసిడెంట్, జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ తెలిపారు. మొత్తం 15 మంది సభ్యులను ఎన్నుకోవడం జరుగుతుందని పేర్కొన్నారు. ఐఆర్ సీఎస్ లో సభ్యత్వం ఉన్న వారు పోటీ చేసేందుకు అర్హులని స్పష్టం చేశారు. ఈ నెల 24 వ తేదీన ఉదయం 10.00 గంటల నుంచి మధ్యాహ్నం 01.00 గంట వరకు నామినేషన్ల దాఖలు, 25వ తేదీన నామినేషన్ల పరిశీలన, 26వ తేదీన నామినేషన్ల ఉప సంహరణ ఉంటుందని, అదే రోజు పోటీలో ఉన్న అభ్యర్థుల జాబితా ప్రకటిస్తామని తెలిపారు. అక్టోబర్ 4వ తేదీన ఆదివారం ఉదయం 08.00 గంటల నుంచి రాజన్నసిరిసిల్ల జిల్లా కేంద్రంలోని జిల్లా సమాఖ్య భవనంలో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ మేనేజింగ్ కమిటీ ఎన్నికలు నిర్వహించనున్నట్లు వెల్లడించారు. అదే రోజు 04.00 గంటలకు కౌంటింగ్, ఫలితాలను ప్రకటిస్తామని తెలిపారు. ఎన్నికల అధికారిగా జిల్లా ఆడిట్ అధికారి శ్రీనివాస్ వ్యవహరిస్తున్నారని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ పేర్కొన్నారు.

# ఆది శ్రీనివాస్ జన్మదినోత్సవం సందర్భంగా వెంకటంపల్లిలో ఘనంగా అన్నదానం

**– వినాయక మండపం వద్ద కేక్ కట్ చేసి భక్తులు, గ్రామ ప్రజలకు అన్న ప్రసాదం పంపిణీ**

వేములవాడ / సెప్టెంబర్ 18 ప్రజాదివాస్

వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ జన్మదినాన్ని పురస్కరించుకుని వెంకటంపల్లి గ్రామంలోని శ్రీ వినాయకుని మండపం వద్ద శుక్రవారం ఘనంగా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. గ్రామ సర్పంచ్ ఆవునూరి లక్ష్మి--చిన్న నరసయ్య ఆధ్వర్యంలో కార్యక్రమం జరిగింది. ముందుగా ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ జన్మదిన వేడుకల్లో భాగంగా కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం భక్తులు, గ్రామ ప్రజలకు అన్నదానం నిర్వహించారు. పెద్ద సంఖ్యలో గ్రామస్తులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ





కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు సోయినేని కర్ణాకర్, ఆత్మ కమిటీ డైరెక్టర్ బండ శ్రీనివాస్ యాదవ్, అచ్చన్నపల్లి సర్పంచ్ నమిలికొండ శంకర్, ఏఎంసీ డైరెక్టర్ పరశురాములు, ఉపసర్పంచ్ వెలిచాల మల్లేశం, గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడు పసునూరి పరశురాములు, ఎదురుగట్ల గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడు బాల్ రెడ్డి పాల్గొన్నారు. అలాగే కాంగ్రెస్ నాయకులు కుమ్మోజి గోపాల్, వల్లెం రమేష్, నేదూరి దేవరాజ్, వినాయక మండప కమిటీ సభ్యులు, మహిళలు, యువకులు, భక్తులు, గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. ఈ సందర్భంగా నిర్వాహకులు ఆది శ్రీనివాస్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తూ ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలతో ప్రజాసేవలో మరింత ముందుకు సాగాలని ఆకాంక్షించారు.

# ఆది శ్రీనివాస్ కు మంత్రి పదవి ఇవ్వాలి: పర్ష హనుమాన్లు

ప్రజాదివస్/ గంభీరావుపేట:



వేములవాడ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ కు మంత్రి పదవి ఇవ్వాలని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు, బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధికార ప్రతినిధి పర్ష హనుమాన్లు కోరారు. శుక్రవారం ఆది శ్రీనివాస్ జన్మదిన సందర్భంగా హైదరాబాదులో మర్యాదపూర్వకంగా కలిసి శాలువ కప్పి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా హనుమాన్లు మాట్లాడుతూ.. ఆది శ్రీనివాస్ కష్టపడి ఎంపీపీ, జడ్పిటిసి, వేములవాడ టెంపుల్ చైర్మన్ గా పనిచేసే ప్రభుత్వ విప్ స్థాయికి ఎదిగారని ఆయన పేర్కొన్నారు. ఓవైపు కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేస్తూ.. బీసీల సమస్యలపై పోరాడిన వ్యక్తి ఆది శ్రీనివాస్ అని, అసెంబ్లీ ఎన్నికల్లో దొరలను మట్టి కరిపించిన ఘనత ఆది శ్రీనివాస్ దక్కుతుందన్నారు.

# వేములవాడ కోర్టు ఆవరణలో ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ జన్మదిన వేడుకలు..

వేములవాడ / సెప్టెంబర్ 18 ప్రజాదివాస్



వేములవాడ కోర్టు ఆవరణలో న్యాయవాదుల ఆధ్వర్యంలో వేములవాడ శాసనసభ్యులు, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి ఆది శ్రీనివాస్ కి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఆయనకు ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలు కలగాలని, ప్రజలకు మరింత సేవ చేసే అవకాశం కలగాలని ఆకాంక్షించారు. "ప్రజాసేవలో ప్రతి అడుగు ప్రజల సంక్షేమం వైపు సాగాలి; సేవా భావంతో పనిచేసే నాయకత్వానికి ప్రజల ఆశీస్సులే గొప్ప బలం." ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు పిట్టల మనోహర్, సీనియర్డజూనియర్ కోర్ట్ ఏజిపి లు బొడ్డు ప్రశాంత్ కుమార్, పుప్పాల భానుకృష్ణ, మాజీ అధ్యక్షులు వేముల సుధాకర రెడ్డి, పెంట రాజు, సీనియర్ న్యాయవాదులు కొడిమ్యాల పురుషోత్తం,నాగుల సంపత్,జెట్టి శేఖర్,అన్నపూర్ణ,సరిత, వేణు కుమార్,బీమా మహేష్, మహేందర్,పద్మ,సుజాత, మమత, మహేష్,రమేష్ లావణ్య, పావని,నాగేంద్రబాబు రాజు,పావని నిఖిల్ న్యాయవాదులు ఇతరులు పాల్గొని ఆది శ్రీనివాస్ గారికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

# పేదల సంక్షేమమే ప్రజా ప్రభుత్వ లక్ష్యం: కాంగ్రెస్

- గంభీరావుపేటలో రేషన్ కార్డుల పంపిణీ



ప్రజా దివాస్/ గంభీరావుపేట:
గంభీరావుపేట మండల కేంద్రంలో నూతనంగా మంజూరైన స్మార్ట్ రేషన్ కార్డులను తహసిల్దార్ మారుతి రెడ్డి,ఏఎంసీ చైర్మన్ కొమీరిశెట్టి విజయ, కాంగ్రెస్ మండల అధ్యక్షులు తిరుపతి గౌడ్ ఆధ్వర్యంలో లబ్ధిదారులకు శుక్రవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా విజయ, తిరుపతి మాట్లాడుతూ.. పేదల సంక్షేమం కోసమే కాంగ్రెస్ ప్రభుత్వ పని చేస్తుందని వారు పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అసెంబ్లీ ఎన్నికల్లో ఇచ్చిన 6 గ్యారంటీలతోపాటు.. సంక్షేమ పథకాలు, అభివృద్ధి పనులు చేపడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మల్లు గారి పద్మ, ఫ్యాక్స్ డైరెక్టర్ రాజ్వీర్, ఏఎంసీ డైరెక్టర్ ప్రభాకర్, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు,వార్డు సభ్యులు, గ్రామస్తులు లబ్ధిదారులు పాల్గొన్నారు

**ఆది శ్రీనివాస్ జన్మదిన వేడుకలు:**
మండల కేంద్రంలో అమరవీరుల స్థూపం వద్ద కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు నిమ్మల తిరుపతి గౌడ్ ఆధ్వర్యంలో వేములవాడ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి సంబరాలు జరిపారు. ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని నిమ్మల తిరుపతి గౌడ్ ఆకాంక్షించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# బిజెపి వర్సెస్ కాంగ్రెస్

- మోధీ ఫోటో ఎందుకు లేదు..?: బిజెపి

ప్రజా దివస్/ గంభీరావుపేట:
గంభీరావుపేట మండల కేంద్రంలో శుక్రవారం స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో బిజెపి, కాంగ్రెస్ పార్టీల మధ్య రగడ నెలకొంది. కార్డులు పంపిణీ చేసే కార్యక్రమంలో ప్రధానమంత్రి నరేంద్ర మోధీ ఫోటో ఎందుకు పెట్టలేదని బిజెపి మండల అధ్యక్షులు కోడే రమేష్ అధికారులను ప్రశ్నించారు. ఈ సందర్భంలో బిజెపి, కాంగ్రెస్ నాయకుల మధ్య వాగ్వివాదం చోటుచేసుకుంది. తహసిల్దార్ మారుతి రెడ్డి జోక్యం చేసుకొని ఇరువర్గాలను శాంతింపజేశారు. అనంతరం బిజెపి నాయకులు స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ కార్యక్రమంలో నుండి వాకౌట్ చేశారు.



# భీమేశ్వరాలయంలో ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ప్రత్యేక పూజలు



వేములవాడ / సెప్టెంబర్ 18 ప్రజాదివాస్
రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం అనుబంధ ఆలయమైన శ్రీ భీమేశ్వర స్వామి వారిని, గౌరవనీయులైన తెలంగాణ ప్రభుత్వ విప్, వేములవాడ శాసనసభ్యులు (ఎమ్మెల్యే) ఆది శ్రీనివాస్ జన్మదినం సందర్భంగా దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఎమ్మెల్యే ఆలయానికి విచ్చేయగానే ఆలయ అర్చకులు, వేద పండితులు స్వస్తి వచనాలతో ఘన స్వాగతం పలికారు. అనంతరం స్వామివారి మండపంలో అర్చకులు, వేద పండితులు ఆది శ్రీనివాస్ కి వేదాశీర్వచనం అందజేశారు. ఈ సందర్భంగా ఆలయ ఈవో రమాదేవి స్వామివారి శేషవస్త్రం, లడ్డూ ప్రసాదం అందజేసి, పూలమొక్కను బహూకరించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అలాగే ఆలయ ఉద్యోగ సంఘం ప్రతినిధులు ఆయనను శాలువాతో ఘనంగా సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు, వేద పండితులు, దేవస్థాన ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

# పోక్సో కేసులో నిందితుడికి 20 ఏళ్ల జైలు శిక్ష.

- మైనర్ బాలికపై లైంగిక వేధింపుల కేసులో సిరిసిల్ల పోక్సో కోర్టు సంచలన తీర్పు.
- మహిళలు,యువతులు వేధింపులకు గురైతే నిర్భయంగా పోలీసులను సంప్రదించండి.
- నిందుతుని శిక్ష పడటంలో కృషి చేసిన అధికారులను, పిపి , సిబ్బందిని అభినందించిన జిల్లా ఎస్పీ.

ఎల్లారెడ్డిపేట మండలం / సెప్టెంబర్ 18 ప్రజాదివాస్
ఎల్లారెడ్డిపేట పోలీస్ స్టేషన్ పరిధిలో మైనర్ బాలికను లైగింక వేధింపులకి గురిచేసిన (పోక్సో) కేసులో నిందుతుడీకి 20 సంవత్సరాల జైలు శిక్ష మరియు 1000/-రూపాయల జరిమానా విధిస్తూ సిరిసిల్ల పోక్సో కోర్టు న్యాయమూర్తి రాధికా జైస్వాల్ శుక్రవారం తీర్పు వెల్లడించినట్లు జిల్లా ఎస్పీ మహేష్ బి.గితే తెలిపారు. ఎల్లారెడ్డిపేట పోలీస్ స్టేషన్ పరిధిలోని ఒక మైనర్ బాలికను మధ్యప్రదేశ్ కి చెందిన చతుర్ సింగ్ మున్నా అనే వ్యక్తి లైగింకా వేధింపులకి గురిచేయాగా బాలిక యొక్క తండ్రి ఫిర్యాదు మెరకు అప్పటి ఎల్లారెడ్డిపేట సి.ఐ బన్సిలాల్ కేసు నమోదు చేసి నిందితుడిని రిమాండ్ కి తరలించడం జరిగింది. అప్పటి డీఎస్పీ చంద్రశేఖర్ దర్యాప్తు అనంతరం కోర్టులో చార్జిషీట్ దాఖలు చేయగా కోర్టు విచారణలో భాగంగా కోర్టు మానిటరింగ్ ఎస్.ఐ శ్రవణ్ యాదవ్ ఆధ్వర్యంలో కోర్టు కానిస్టేబుల్ శ్రీనివాస్ కోర్టు మానిటరింగ్ కానిస్టేబుల్ నవీన్, పొక్సో కోర్టు కానిస్టేబుల్ వెన్నెల కోర్టులో 19 మంది సాక్షులను ప్రవేశపెట్టగా ప్రాసిక్యూషన్ తరుపున పబ్లిక్ ప్రాసిక్యూటర్ జాన్సీ వాదించగా, శాస్త్రీయ ఆధారాలు,సాక్షులను పరిశీలించిన న్యాయమూర్తి నేరము రుజువు కావడంతో నిందితుడైన చతుర్ సింగ్ మున్నా కు 20 సంవత్సరాలు జైలు శిక్ష మరియు 1000/- జరిమాన విధించారు. మహిళల భద్రతకు పోలీస్ శాఖ అత్యంత ప్రాధాన్యత ఇస్తుందని, వేధింపులు లేదా అన్యాయం ఎదురైతే మహిళలు, విద్యార్థినులు నిర్భయంగా పోలీసులను సంప్రదించాలని జిల్లా ఎస్పీ తెలిపారు. నేరం చేసిన వారు ఎవరైనా చట్టం



నుంచి తప్పించుకోలేరని, సమర్థవంతమైన దర్యాప్తు, ప్రాసిక్యూషన్ సమన్వయంతో నిందితులకు కఠిన శిక్షలు పడేలా చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు. ఈకేసులో పకడ్బందీగా దర్యాప్తు చేపట్టి నిందితునికి శిక్ష పడటంలో కృషి చేసిన అప్పటి, ప్రస్తుత సిరిసిల్ల డిఎస్పీ లు చంద్రశేఖర్, నాగేంద్రచారి, అప్పటి , ప్రస్తుత సి. ఐలు బన్సిలాల్,వెంకటేష్ , పబ్లిక్ ప్రాసిక్యూటర్ జాన్సీ , కోర్టు మానిటరిశీగ్ ఎస్.ఐ శ్రవణ్ యాదవ్ , ఎల్లారెడ్డిపేట్ ఎస్.ఐ రమేష్ , కోర్టు కానిస్టేబుల్ శ్రీనివాస్,ఎం కానిస్టేబుల్ నవీన్, పొక్సో కోర్టు కానిస్టేబుల్ వెన్నెల, భరోసా సెంటర్ లీగల్ సపోర్ట్ పర్సన్ లహరిక లను జిల్లా ఎస్పీ అభినందిచారు.

# ఎర్ర శ్రీనివాస్ ఆధ్వర్యంలో 1000 మందికి భారీ అన్నదాన కార్యక్రమం

- వినాయక మండపంలో ఆది శ్రీనివాస్ జన్మదిన వేడుకలు
-ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్‌కు మంత్రి పదవి లభించాలని ఆకాంక్ష
-వేములవాడలో భక్తిశ్రద్ధలతో వినాయక చవితి వేడుకలు
-గణనాథుని మండపం వద్ద కాంగ్రెస్ నాయకుల ప్రత్యేక పూజలు



వేములవాడ / సెప్టెంబర్ 18 ప్రజాదివాస్
వేములవాడ పట్టణ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణనాథుని మండపం వద్ద వినాయక నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకుని శుక్రవారం భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఉత్సవాల్లో భాగంగా 5వ రోజు స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక అర్చన కార్యక్రమాలు చేపట్టారు. అనంతరం స్థానిక శాసనసభ్యులు, తెలంగాణ ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, పట్టణ ఎగ్జిక్యూటివ్ మెంబర్ ఎర్ర శ్రీనివాస్ ఆధ్వర్యంలో సుమారు 1,000 మంది భక్తులకు ఘనంగా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వేములవాడ మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు హాజరై భక్తులకు స్వయంగా అన్నప్రసాదాలను వడ్డించారు.ఈ సందర్భంగా ఎర్ర శ్రీనివాస్ మాట్లాడుతూ... బొజ్జ గణపయ్య దివ్య కృపాకటాక్షాలతో, వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామివారి ఆశీస్సులతో ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో, అష్టైశ్వర్యాలతో సంతోషంగా జీవించాలని ఆకాంక్షించారు. రాజన్న దయతో, కాంగ్రెస్ పార్టీ అధిష్టానం ఆది శ్రీనివాస్‌కు త్వరలోనే మంత్రి పదవిని కట్టబెట్టాలని ఆకాంక్షించారు. ఆయనకు మంత్రి పదవి లభిస్తే వేములవాడ ప్రాంతం అన్ని రంగాల్లో మరింత వేగంగా అభివృద్ధి చెందుతుందన్నారు. అంతకుముందు పట్టణ కాంగ్రెస్ నేతలు మాట్లాడుతూ... పట్టణంలో వినాయక నవరాత్రి ఉత్సవాలను ఆధ్యాత్మిక వాతావరణంలో జరుపుకోవడం ఆనందంగా ఉందన్నారు. వర్షాలు సమృద్ధిగా కురిసి, పాడిపంటలు బాగా పండి ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని స్వామివారిని ప్రార్థించినట్లు తెలిపారు. అన్నదానం అత్యంత పవిత్రమైన కార్యమని, ఈ సేవా కార్యక్రమానికి సహకరించిన పార్టీ శ్రేణులకు, జిల్లా కాంగ్రెస్ నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు తూము మధు, జిల్లా కాంగ్రెస్ నాయకులు పులి రాంబాబు గౌడ్, చిలక రమేష్, ఇప్పపూల అజయ్, ముంజ ఉమేందర్, మస్తాన్, మూడపల్లి నాగరాజు, మర్రిపల్లి రాజు, మైలారం రాము, అరుణ్ తేజ చారి, పట్టణ ఆర్యవైశ్య సంఘం నేతలు, బస్వా దశరథం, బస్వా శ్రీనివాస్, వేణు పట్టణ ఎగ్జిక్యూటివ్ మెంబర్ ఎర్ర శ్రీనివాస్‌తో పాటు కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులు, వివిధ విభాగాల నాయకులు, కార్యకర్తలు మరియు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# ప్రజలకు మరింత చేరువగా వైద్య సేవలు

- జిల్లా కలెక్టర్ గరిమ అగర్వాల్
- ఎల్లారెడ్డిపేట, కిషన్ దాస్ పేట(కిష్టంపల్లి)లో పల్లె దవాఖానాలు ప్రారంభించిన జిల్లా కలెక్టర్





ఎల్లారెడ్డిపేట మండలం / సెప్టెంబర్ 18 ప్రజాదివాస్
పల్లె దవాఖానాలతో ప్రజలకు మరింత చేరువగా వైద్య సేవలు అందుబాటులోకి వస్తాయని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ తెలిపారు. ఎల్లారెడ్డిపేట మండలకేంద్రం, కిషన్ దాస్ పేట(కిష్టంపల్లి)లో పల్లె దవాఖానాల ప్రారంభ కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించగా, ముఖ్య అతిథిగా జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ హాజరయ్యారు. ఆయా పల్లె దవాఖానాలు ప్రారంభించారు. పల్లె దవాఖానాలో నిర్మించిన వివిధ గదులను అధికారులతో కలిసి పరిశీలించారు. జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ.. పల్లె దవాఖానాల నిర్మాణంతో ప్రజలకు మరింత మెరుగైన వైద్య సేవలు అందుబాటులోకి వస్తాయని తెలిపారు. వైద్యులు, సిబ్బంది ప్రతి రోజూ గర్భిణులు, బాలింతలు, చిన్న పిల్లలు వృద్ధులకు వైద్య సేవలు అందిస్తారని వివరించారు. పిల్లలు, గర్భిణులకు క్రమం తప్పకుండా టీకాలు, ఆరోగ్య పరీక్షలు, సలహాలు సూచనలు అందిస్తారని పేర్కొన్నారు. ప్రజలు ప్రభుత్వ వైద్య సేవలను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ పిలుపు నిచ్చారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ సబేరా బేగం, పీఏసీఎస్ చైర్మెన్ కృష్ణారెడ్డి, సెస్ డైరెక్టర్ కృష్ణహరి, మండల ప్రత్యేక అధికారి అఫ్జల్ బేగం, సర్పంచ్ నరసింహులు, జిల్లా వైద్యాధికారి ఏంజెలా ఆల్ఫ్రెడ్, ఈఈ పీఆర్ సుదర్శన్ రెడ్డి, ఇంచార్జి తహసీల్దార్ రజని, ఎంపీడీఓ సత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

# హత్య కేసులో నిందితుడికి యవజ్జీవకారగరా(జీవితఖైదు) శిక్ష.

- సమర్ధవంతమైన దర్యాప్తు,బలమైన సాక్ష్యాధారాలతో సంచలన తీర్పు వెల్లడించిన జిల్లా న్యాయస్థానం.
- నేరాలకు పాల్పడిన వారు శిక్షల నుండి తప్పుంచుకులేరు: జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే.
- నిందుతుని శిక్ష పడటంలో కృషి చేసిన అధికారులకు ,పిపి , సిబ్బందికి అభినందనలు.

వేములవాడ / సెప్టెంబర్ 18 ప్రజాదివాస్
వేములవాడ పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదైన హత్య కేసులో నిందితుడు కోరేపు రాజ్‌కుమార్‌కు జీవిత ఖైదుతో పాటుగా రూ.10,000/- జరిమానా విధిస్తూ జిల్లా ప్రధాన న్యాయమూర్తి నీరజ శుక్రవారం రోజున తీర్పు వెల్లడించినట్లు జిల్లా ఎస్పీ తెలిపారు.వేములవాడ పట్టణంలోని గాంధీనగర్‌కు చెందిన కోరేపు రాజ్‌కుమార్‌కు, పుదారి శ్రీనివాస్ గౌడ్‌కు మధ్య గతంలో వివాదాలు ఉండేవి. ఈనేపథ్యంలో వీరికి తరచు గొడవలు జరుగగా , కోరేపు రాజ్ కుమార్ శ్రీనివాస్ గౌడ్‌ను హత్య చేయాలనే ఉద్దేశంతో 26.09.2020 రోజున పని నిమిత్తం వెళ్తున్న శ్రీనివాస్‌పై రాజ్‌కుమార్ గొడ్డలితో దాడి చేయడంతో ఆయన మృతి చెందారు.

**పోలీసుల సమర్ధవంతమైన దర్యాప్తు.**

ఈఘటనపై మృతుడి భార్య పుదారి వసంత ఇచ్చిన ఫిర్యాదు మేరకు అప్పటి వేములవాడ సీఐ వెంకటేష్ కేసు నమోదు చేసి పకడ్బందీగా దర్యాప్తు చేపట్టారు.దర్యాప్తు అనంతరం నిందితుడిని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించి,కోర్టులో చార్జిషీట్ దాఖలు చేశారు.

**18 మంది సాక్షుల వాంగ్మూలాలు.**

కోర్టు విచారణలో భాగంగా జమీ ఎస్ఐ శ్రవణ్ యాదవ్ ఆధ్వర్యంలో కోర్టు కానిస్టేబుల్ మహేందర్, జమీ కానిస్టేబుల్ నవీన్ తదితరుల సమన్వయంతో 18 మంది సాక్షులను కోర్టులో ప్రవేశపెట్టారు. ప్రాసిక్యూషన్ తరపున గత పబ్లిక్ ప్రాసిక్యూటర్ శ్రీనివాస్, ప్రస్తుత పబ్లిక్ ప్రాసిక్యూటర్ రజనీకాంత్ వాదనలు వినిపించారు. శాస్త్రీయ,సాంకేతిక ఆధారాలు మరియు సాక్షుల వాంగ్మూలాలను పరిశీలించిన అనంతరం జిల్లా ప్రధాన న్యాయమూర్తి నీరజ నిందితుడు కోరేపు రాజ్‌కుమార్‌కు జీవిత ఖైదు జైలు శిక్షతో పాటు రూ.10,000/- జరిమానా



విధించారు.సమాజంలో నేరం చేసిన వారు ఎవరూ శిక్ష నుండి తప్పించుకోలేరని, శిక్షల ద్వారానే సమాజంలో మార్పు సాధ్యమని జిల్లా ఎస్పీ తెలిపారు. పోలీసులు మరియు ప్రాసిక్యూషన్ సమన్వయంతో వ్యూహాత్మకంగా న్యాయ విచారణ, న్యాయ నిరూపణ నిర్వహించి నిందితులకు తప్పనిసరిగా శిక్షలు పడేలా చర్యలు తీసుకుంటారని తెలిపారు.ఈకేసులో పకడ్బందీగా దర్యాప్తు చేపట్టి నిందితునికి శిక్ష పడటంలో కృషి చేసిన అప్పటి వేములవాడ సిఐ వెంకటేశ్, ప్రస్తుత సిఐ వీరప్రసాద్,పబ్లిక్ ప్రాసిక్యూటర్ లు శ్రీనివాస్, రజినీకాంత్ , కోర్టు మానిటరిశీగ్ ఎస్.ఐ శ్రవణ్ యాదవ్ ,కోర్టు కానిస్టేబుల్ మహేందర్,ఎెఎం కానిస్టేబుల్ నవీన్ లను జిల్లా ఎస్పీ ప్రత్యేకంగా అభినందిచారు.

# రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ గారికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు



హైదరాబాద్ /సెప్టెంబర్ 18 ప్రజాదివాస్
తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు అసెంబ్లీ లోని ముఖ్యమంత్రి ఛాంబర్ లో రాష్ట్ర ప్రభుత్వ విప్ వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ గారికి జన్మదినం సందర్భంగా ముఖ్యమంత్రి గారి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.. ప్రజా సేవలో నిమగ్నమై రాష్ట్ర అభివృద్ధికి, రాష్ట్రంలో ప్రజా పాలనలో భాగస్వామ్యం కావడానికి భగవంతుడు సంపూర్ణ ఆరోగ్యాలు ప్రసాదించాలని తెలియజేస్తూ శుభాకాంక్షలు తెలిపారు..

# రాజన్న దయతో ఆది శ్రీనివాస్‌కు మంత్రి పదవి ఇవ్వాలి: మున్సిపల్ చైర్మన్

- వెయ్యి రోజుల ప్రజా పాలనలో వేములవాడ అభివృద్ధికి రూ 1000 కోట్ల నిధులు
- శ్రీ రాజరాజేశ్వరుని సన్నిధిలో మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు ప్రత్యేక పూజలు
- కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు తూమ్ మధు కాంగ్రెస్ పార్టీ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో వేములవాడ రాజన్న ఆలయంలో కోడె మొక్కు చెల్లించిన కాంగ్రెస్ శ్రేణులు
- ఆది శ్రీనివాస్ నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలి: పుల్కం రాజు
- తెలంగాణ చౌక్‌లో ఘనంగా కేక్ కట్ చేసి సంబరాలు జరిపిన నాయకులు





వేములవాడ / సెప్టెంబర్ 18 ప్రజాదివాస్
వేములవాడ పట్టణ కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో తెలంగాణ ప్రభుత్వ విప్, స్థానిక శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ జన్మదిన వేడుకలను శుక్రవారం పట్టణ వ్యాప్తంగా కాంగ్రెస్ శ్రేణుల సంబరాల నడుమ నిర్వహించారు. ఈ సందర్భంగా పురపాలక సంఘం చైర్మన్ పుల్కం రాజు, స్థానిక కౌన్సిలర్లు, కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలతో కలిసి దక్షిణ కాశీగా ప్రసిద్ధి చెందిన ప్రముఖ పుణ్యక్షేత్రం శ్రీ భీమేశ్వర స్వామివారి దేవాలయానికి చేరుకుని, ఆలయంలో స్వామివారికి పవిత్రమైన కోడె మొక్కు చెల్లించుకుని, స్వామివారి సన్నిధిలో ప్రత్యేక పూజలు నిర్వహించి ఆది శ్రీనివాస్ పేరిట అర్చనలు జరిపించారు. ఆలయ దర్శనం పూర్తయిన అనంతరం భీమేశ్వరుని ప్రాంగణంలో భక్తులకు, స్థానిక నిరుపేదలకు, బాటసారులకు పెద్ద ఎత్తున పండ్ల పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టారు.ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు మాట్లాడుతూ... వేములవాడ నియోజకవర్గ ప్రజాప్రతినిధి, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ కు పురపాలక వర్గం, కాంగ్రెస్ పార్టీ నాయకులు, పట్టణ ప్రజలందరి తరఫున హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. శ్రీ రాజరాజేశ్వర స్వామివారి దివ్య ఆశీస్సులతో ఆది శ్రీనివాస్ నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో, సకల సుఖసంతోషాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. ప్రజా సేవలో నిరంతరం నిమగ్నమయ్యేందుకు, ప్రజల కష్టసుఖాల్లో తోడుగా ఉండేందుకు అవసరమైన పూర్తి శక్తి సామర్థ్యాలు, ధైర్యాన్ని ఆ భగవంతుడు ప్రసాదించాలని కోరారు. రాబోయే రోజుల్లో ఆది శ్రీనివాస్ మరిన్ని ఉన్నత పదవులను అధిరోహించి ప్రాంతీయంగా, రాష్ట్రస్థాయిలో గొప్ప నాయకుడిగా ఎదగాలని ఆశాభావం వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో, ఆది శ్రీనివాస్ దూరదృష్టి, ప్రత్యేక ఆలోచనా విధానంతో వేములవాడ ప్రాంతం రాబోయే కాలంలో అన్ని రంగాల్లో అగ్రగామిగా అభివృద్ధి చెందుతుందని ధీమా వ్యక్తం చేశారు.

కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత గడిచిన వెయ్యి రోజుల ప్రజా పాలనలో ప్రత్యేకంగా నిధులు తీసుకువచ్చి వేములవాడ నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో ముందంజలో నిలిపారని పుల్కం రాజు కొనియాడారు. ఆది శ్రీనివాస్ ఆలోచనా సరళి, ప్రజా సంక్షేమ విధానాలు కేవలం వేములవాడకే పరిమితం కాకుండా, యావత్తు తెలంగాణ రాష్ట్రానికే ఒక దిశా నిర్దేశంలా నిలుస్తున్నాయని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ఆ విధానాలను రాష్ట్రవ్యాప్తంగా అవలంబిస్తున్నారని స్పష్టం చేశారు. ఎల్లవేళలా ప్రజల మధ్యనే ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేసే ఒక నిజమైన బహుజన నాయకుడి జన్మదిన వేడుకలను ఈ రీతిలో ఘనంగా జరుపుకోవడం ఎంతో సంతోషాన్ని ఇస్తోందన్నారు. ఆయన ప్రజా జీవితంలో ఎలాంటి విఘ్నాలు లేకుండా నిండు నూరేళ్లు ప్రశాంతంగా ముందడుగు వేయాలని ఆకాంక్షించారు.అంతేకాకుండా, శ్రీ రాజరాజేశ్వర స్వామివారి దయాకటాక్షాలతో పాటు, కాంగ్రెస్ పార్టీ అధిష్టానం, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆది శ్రీనివాస్ సేవలను గుర్తించి ఆయనకు త్వరలోనే రాష్ట్ర మంత్రివర్గంలో చోటు కల్పించి, మంత్రి పదవిని కట్టబెట్టాలని పుల్కం రాజు కోరారు. బహుజన సామాజిక వర్గానికి చెందిన ఆది శ్రీనివాస్ కు మంత్రి పదవి లభిస్తే వేములవాడ నియోజకవర్గంతో పాటుగా యావత్తు తెలంగాణ రాష్ట్ర ప్రజలందరికీ ఎంతో మేలు జరుగుతుందని అన్నారు. ఆయన నాయకత్వంలో రాష్ట్రం అన్ని రంగాల్లో, ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాలు సంపూర్ణ అభివృద్ధి సాధిస్తాయని పేర్కొన్నారు. ఇప్పటికే నియోజకవర్గంలో విద్య, వైద్య రంగాలలో విప్లవాత్మకమైన మార్పులు తీసుకువచ్చారని, ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ అత్యంత పారదర్శకంగా, అవినీతికి తావులేకుండా అందేలా ఆది శ్రీనివాస్ నాయకత్వంలో అమలవుతున్నాయని చైర్మన్ తెలిపారు. నియోజకవర్గ ప్రజల తరఫున, కాంగ్రెస్ పార్టీ శ్రేణుల తరఫున అధిష్టానాన్ని వేడుకుంటున్నామని, ఆది శ్రీనివాస్ కు తగిన గుర్తింపుగా మంత్రి పదవి ఇచ్చి గౌరవించాలని విజ్ఞప్తి చేశారు.ఆలయంలో ప్రత్యేక పూజలు, పండ్ల పంపిణీ కార్యక్రమం ముగిసిన అనంతరం, నాయకులు, కార్యకర్తలు అందరూ కలిసి పట్టణంలోని తెలంగాణ చౌక్ వద్దకు చేరుకుని ప్రజాప్రతినిధులు, కౌన్సిలర్లు, కాంగ్రెస్ కార్యకర్తల మధ్య ఆది శ్రీనివాస్ జన్మదిన సందర్భంగా భారీ కేక్ కటింగ్ కార్యక్రమాన్ని నిర్వహించారు.

# భక్తి శ్రద్ధలతో వినాయక నిమజ్జన ఉత్సవాలు నిర్వహించాలి

- శాంతియుతంగా వేడుకలు చేపట్టాలి
- భక్తులు అధికారులకు సహకరించాలి
- ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్
- జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్, ఎస్పీ మహేష్ బి గితె తో కలిసి వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయ గుడి చెరువు వద్ద ఏర్పాట్ల పరిశీలించిన విప్







వేములవాడ / సెప్టెంబర్ 18 ప్రజాదివాస్
భక్తి శ్రద్ధలతో వేములవాడ పట్టణంలో ఈ నెల 23వ తేదీన వినాయక నిమజ్జన వేడుకలు నిర్వహించాలని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ పిలువు నిచ్చారు. వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయ గుడి చెరువు వద్ద వినాయక నిమజ్జన వేడుకల కోసం మున్సిపల్, పోలీస్, రెవెన్యూ ఇతర శాఖల ఆద్వర్యంలో చేస్తున్న ఏర్పాట్లను గురువారం ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్, ఎస్పీ మహేష్ బి గితె తో కలిసి పరిశీలించారు...

# ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ జన్మదిన వేడుకలు



ముస్తాబాద్/ సెప్టెంబర్18 ప్రజా దివాస్
రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండల కేంద్రంలో రాజీవ్ గాంధీ విగ్రహం ముందర వేములవాడ శాసన సభ్యులు ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ జన్మదిన వేడుకలు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గజ్జల రాజు ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి స్వీట్లు పంచుకొని జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గజ్జల రాజు, కర్ణాకర్ మహేష్ జిల్లా నాయకులు ఏళ్ళ బాల్ రెడ్డి ఆత్మ కమిటీ చైర్మన్ కొండము రాజిరెడ్డి భాను సిద్ధారెడ్డి, శ్రీనివాస్, యాదగిరి గౌడ్ పలు హోదాలో ఉన్న కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు

# ప్లాస్టిక్ రహిత గ్రామంగా గొట్టిముక్కుల

**- ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించేందుకు సమిష్టిగా కృషి చేయాలి..**
**- జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్**

ప్రజాదివాస్

కామారెడ్డి జిల్లా దోమకొండ మండలం గొట్టిముక్కుల గ్రామాన్ని ప్లాస్టిక్ రహిత గ్రామంగా తీర్చిదిద్దేందుకు గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో చేపడుతున్న కార్యక్రమాలను జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా గ్రామంలో నిర్వహించిన ప్లాస్టిక్ రహిత గ్రామ కార్యక్రమంలో పాల్గొన్న కలెక్టర్.. ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించేందుకు గ్రామపంచాయతీ చేపడుతున్న చర్యలను అభినందించారు.గ్రామ సర్పంచ్ గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అవగాహన కార్యక్రమాలను కలెక్టర్‌కు వివరించారు. కమ్యూనిటీల వారీగా స్టీల్ ప్లేట్లు, గ్లాసులు కొనుగోలు చేసి వివిధ శుభకార్యాలు, సామాజిక కార్యక్రమాల్లో వాటినే వినియోగించేలా చర్యలు చేపట్టినట్లు తెలిపారు. దీంతో పేపర్, ప్లాస్టిక్ ప్లేట్లు, గ్లాసుల వినియోగాన్ని తగ్గిస్తున్నట్లు వివరించారు.అలాగే గ్రామంలో ప్లాస్టిక్ వ్యర్థాలను ఎక్కడపడితే అక్కడ పడవేయకుండా గ్రామపంచాయతీకి తీసుకువచ్చి అందజేసేలా ప్రజలను ప్రోత్సహిస్తున్నట్లు తెలిపారు. ప్లాస్టిక్ వ్యర్థాలను అందజేసే వారికి ప్రోత్సాహకంగా స్టీల్ వాటర్ బాటిళ్లను అందిస్తున్నట్లు పేర్కొన్నారు. ఐకేపీ సంఘ భవనంలో కమ్యూనిటీ కార్యక్రమాల కోసం ఒక దాత 300 స్టీల్ ప్లేట్లను విరాళంగా అందించేందుకు ముందుకు వచ్చినట్లు తెలిపారు.ఆరు మహిళా సంఘాలకు రూ.కోటి బ్యాంకు రుణాలు కార్యక్రమంలో భాగంగా కెనరా బ్యాంక్ ద్వారా ఆరు మహిళా సంఘాలకు బ్యాంక్ లింకేజీ కింద మొత్తం రూ.కోటి రుణాలను మంజూరు చేశారు. ఈ సందర్భంగా రుణాలకు సంబంధించిన చెక్కులను జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ మహిళా సంఘాల ప్రతినిధులకు అందజేశారు.మహిళా సంఘాలు బ్యాంకు రుణాలను సద్వినియోగం చేసుకొని ఆదాయాభివృద్ధి కార్యకలాపాలు చేపట్టి ఆర్థికంగా మరింత అభివృద్ధి చెందాలని కలెక్టర్ సూచించారు.ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించాలి ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించేందుకు గొట్టిముక్కుల గ్రామంలో చేపడుతున్న చర్యలు అభినందనీయమని కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ అన్నారు. ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించడం ఒక్కరి బాధ్యత కాదని, ప్రజలు, అధికారులు, ప్రజాప్రతినిధులు సమిష్టిగా కృషి చేసినప్పుడే ఆశించిన ఫలితాలు సాధ్యమవుతాయని పేర్కొన్నారు.ప్లాస్టిక్ వ్యర్థాల వల్ల నీరు, నేల, పర్యావరణంపై ప్రతికూల ప్రభావం పడుతుందని తెలిపారు. ప్లాస్టిక్ వినియోగాన్ని క్రమంగా తగ్గించి పర్యావరణ పరిరక్షణలో ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతను నిర్వర్తించాలని సూచించారు. "ప్లాస్టిక్‌కు నో చెప్పండి.. వ్యాధులను నివారించండి.. నీరు, నేల, పర్యావరణాన్ని పరిరక్షించండి" అనే సందేశాన్ని ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని కలెక్టర్ సూచించారు. గ్రామంలో చేపడుతున్న కార్యక్రమాలను నిరంతరం కొనసాగిస్తూ మరింత మందిని భాగస్వాములను చేయాలని




అధికారులను ఆదేశించారు.విద్యార్థులతో అవగాహన కార్యక్రమం ప్లాస్టిక్ వినియోగం వల్ల కలిగే నష్టాలు, ప్లాస్టిక్ వ్యర్థాల నిర్వహణ, పర్యావరణ పరిరక్షణపై యూపీఎస్ పాఠశాల విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్లాస్టిక్ నివారణపై అవగాహన కల్పించే స్కిట్‌ను ప్రదర్శించారు. విద్యార్థుల ప్రదర్శనను కలెక్టర్, అధికారులు అభినందించారు.కార్యక్రమంలో భాగంగా జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఎన్.వై. గిరి ప్రతి ఇంటికి జూట్ బ్యాగులను పంపిణీ చేశారు. ప్లాస్టిక్ క్యారీ బ్యాగులకు బదులుగా పునర్వినియోగ జూట్ బ్యాగులను వినియోగించాలని ప్రజలకు సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఎన్.వై. గిరి, డీఆర్డీఏ పీడీ దామోదర్ రెడ్డి, స్పెషల్ ఆఫీసర్ జ్యోతి, డీఎల్‌పీఓ శ్రీనివాస్, కెనరా బ్యాంక్ అధికారులు, గ్రామపంచాయతీ ప్రతినిధులు, మహిళా సంఘాల సభ్యులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# గొట్టిముక్కులలో చేయూత పెన్షన్ దరఖాస్తుల పరిశీలన..

**-అర్హులైన ప్రతి లబ్ధిదారుడికి ప్రభుత్వ ప్రయోజనం అందేలా చర్యలు: కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్**



ప్రజాదివాస్

కామారెడ్డి జిల్లా దోమకొండ మండలం గొట్టిముక్కుల గ్రామంలో చేయూత పెన్షన్లకు సంబంధించిన దరఖాస్తుల పరిశీలన ప్రక్రియను జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ శుక్రవారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు.చేయూత పెన్షన్ల పరిశీలనలో భాగంగా డీవీఓ (డిసిగ్నేటెడ్ వెరిఫికేషన్ ఆఫీసర్) యాప్ ద్వారా వితంతు పెన్షన్ దరఖాస్తులను ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేస్తున్న విధానాన్ని కలెక్టర్ పరిశీలించారు. దరఖాస్తుదారుల వివరాలు, సంబంధిత ధ్రువపత్రాలను పరిశీలించిన అనంతరం యాప్‌లో వివరాలను నమోదు చేసి ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేస్తున్న తీరును అధికారులను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. పెన్షన్ దరఖాస్తుల పరిశీలనలో పూర్తి పారదర్శకత పాటించాలని సూచించారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం అర్హత ఉన్న ప్రతి లబ్ధిదారుడికి చేయూత పెన్షన్ ప్రయోజనం అందేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.దరఖాస్తుల పరిశీలన, ధ్రువపత్రాల తనిఖీ, డీవీఓ యాప్‌లో వివరాల నమోదు, ఆన్‌లైన్ అప్‌లోడ్ ప్రక్రియను నిర్ణీత విధానంలో వేగవంతంగా పూర్తి చేయాలని సూచించారు. అర్హులైన వారికి ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అధికారులు సమన్వయంతో పనిచేయాలని తెలిపారు.

# ముత్యంపేట ఆయుష్మాన్ ఆరోగ్య మందిరంలో కలెక్టర్ ఆకస్మిక తనిఖీలు..

**-వైద్య సేవలతో పాటు పరిశుభ్రతకు ప్రాధాన్యత ఇవ్వాలి: కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్**

ప్రజాదివాస్ :

కామారెడ్డి జిల్లా దోమకొండ మండలం ముత్యంపేట గ్రామంలోని ఆయుష్మాన్ ఆరోగ్య మందిరం ( ఏ.ఏ.ఎం. )ను జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ శుక్రవారం ఆకస్మికంగా సందర్శించి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కేంద్రంలో ప్రజలకు అందుతున్న వైద్య సేవలు, ఔషధాల నిల్వలు, రికార్డులను పరిశీలించారు.ఆయుష్మాన్ ఆరోగ్య మందిరంలో ప్రజలకు అందిస్తున్న వైద్య సేవల తీరుపై కలెక్టర్ సంతృప్తి వ్యక్తం చేశారు. ప్రజలకు నాణ్యమైన ఉచిత వైద్య సేవలు సకాలంలో అందేలా వైద్య సిబ్బంది నిరంతరం పర్యవేక్షించాలని సూచించారు."ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడం ప్రభుత్వ



ప్రధాన లక్ష్యం. ఆరోగ్య మందిరాలకు వచ్చే ప్రతి ఒక్కరికీ అవసరమైన వైద్య సేవలు, మందులు సకాలంలో అందేలా సిబ్బంది బాధ్యతతో పనిచేయాలి" అని కలెక్టర్ అన్నారు.ఆస్పత్రి ప్రాంగణంతో పాటు స్టోర్ రూమ్‌ను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచాలని అధికారులను ఆదేశించారు. వైద్య సేవలు అందించే ప్రదేశంలో పరిశుభ్రతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని, ఆస్పత్రి పరిసరాలు స్వచ్ఛంగా, ఆహ్లాదకరంగా ఉండేలా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు.ఔషధాల నిల్వలను క్రమం తప్పకుండా పరిశీలిస్తూ అవసరమైన మందులు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని, రోగులకు సకాలంలో మందులు పంపిణీ చేయాలని ఆదేశించారు. వైద్య సిబ్బంది ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని తెలిపారు.ప్రజలు ప్రభుత్వ ఆరోగ్య కేంద్రాలపై నమ్మకంతో వచ్చేలా వైద్య సేవల నాణ్యతను మరింత మెరుగుపరచాలని కలెక్టర్ సూచించారు. ప్రతి రోగితో మర్యాదగా వ్యవహరిస్తూ, వారి సమస్యలను సత్వరమే పరిష్కరించేలా చూడాలని పేర్కొన్నారు.ఈ తనిఖీ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఎన్.వై. గిరి, డీఎంహెచ్ఓ డా. వెంకట్, సర్పంచ్, స్థానిక వైద్య అధికారులు, ఆరోగ్య సిబ్బంది, పంచాయతీ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# అన్నారం గ్రామంలో స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ..

ప్రజాదివాస్



కామారెడ్డి జిల్లా బీర్కూర్ మండల కేంద్రంలోని అన్నారం గ్రామంలో స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని గ్రామ సర్పంచ్ కవిత పండరి ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ కవిత మాట్లాడుతూ రైతునగర్, అన్నారం గ్రామపంచాయతీలకు కలిపి మొత్తం 432 స్మార్ట్ రేషన్ కార్డులను పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. అర్హులైన కుటుంబాలకు స్మార్ట్ రేషన్ కార్డులు అందించడం ద్వారా ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలు మరింత సులభంగా అందే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్, జీపీ ఓ హనుమాన్లు, పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్, రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు దోసకాయ వెంకన్న, మునిగే కిష్టారెడ్డి, కరోబార్ సాయిలు, గ్రామ పెద్దలు, ప్రజలు పాల్గొన్నారు.

# సూర్యాపేట మీదుగా బుల్లెట్ ట్రైన్ వేయాలి

**- రైల్వే కారిడార్ సాధనకు న్యాయవాదుల భారీ ర్యాలీ**

ప్రజాదివాస్

సూర్యాపేట మీదుగా బుల్లెట్ ట్రైన్‌తో పాటు సాధారణ రైల్వే లైన్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ సూర్యాపేట జిల్లా కేంద్రంలో శుక్రవారం బంద్ నిర్వహించారు. ఈ సందర్భంగా సూర్యాపేట జిల్లా బార్ అసోసియేషన్ అధ్యక్షులు నూకల సుదర్శన్ రెడ్డి ఆధ్వర్యంలో న్యాయవాదులు కోర్టు విధులకు హాజరుకాకుండా భారీ ర్యాలీ చేపట్టారు.సూర్యాపేట జిల్లా కోర్టు భవన సముదాయం నుంచి ప్రారంభమైన ర్యాలీ పూల సెంటర్, పొట్టి శ్రీరాములు సెంటర్, 60 ఫీట్ల రోడ్డు, కొత్త బస్టాండు మీదుగా బాబు జగ్జీవన్‌రామ్, మహాత్మా జ్యోతిబాపూలే, డాక్టర్ బీఆర్ అంబేద్కర్ తెలంగాణ సర్కిల్ మీదుగా తిరిగి కోర్టు ప్రాంగణానికి చేరుకుంది.ఈ



సందర్భంగా బార్ అసోసియేషన్ అధ్యక్షులు నూకల సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం గతంలో ప్రతిపాదించిన అలైన్‌మెంట్ ప్రకారం శంషాబాద్ఇబ్రహీంపట్నంచౌటుప్పల్చిట్యాలనకిరేకల్సూర్యాపేటకోదాడజగ్గయ్యపేటఅమరావతి మద్రాస్ మార్గంలో బుల్లెట్ ట్రైన్, సాధారణ రైల్వే లైన్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.ఈ రైల్వే మార్గం ఏర్పాటైతే లక్షలాది మంది ప్రజలు, వ్యాపారులు, రైతులు, ఉద్యోగులు, విద్యార్థులు, యువతకు ప్రయోజనం కలుగుతుందని అన్నారు. రైల్వే శాఖకు కూడా ఆర్థికంగా లాభదాయకంగా ఉంటుందని పేర్కొన్నారు. గతంలో ఇచ్చిన హామీని అమలు చేయకపోతే న్యాయవాదులంతా ఐక్యంగా ప్రజలను సమీకరించి రైల్వే సాధన కోసం నిరంతర పోరాటం కొనసాగిస్తామని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి తల్లమల్ల హసేన్, ఉపాధ్యక్షులు పోలబోయిన నరసయ్య, సీనియర్ న్యాయవాదులు బొమ్మగాని శ్రీనివాస్, కాకి రామిరెడ్డి, బాణాల విజయ్ కుమార్, సీనేపల్లి సోమేశ్వర్, దప్పు మల్లయ్య, రఘు రామారావు, సహాయ కార్యదర్శి పసల బాలరాజు, క్రీడల కార్యదర్శి పత్తిపాక రాధాకృష్ణ, మహిళా ప్రతినిధి ఊర గాయత్రి, మీసాల శ్రీనివాస్, బుక్క సుజాత, కాసం సరిత, చంద్రకాంత్, సుంకర రవి, తరుణ్, నాగార్జున, ఊట్కూరి సైదులు తదితరులు పాల్గొన్నారు.

# బీర్కూర్ ఎంజేపీ కళాశాలకు ఐదు సిమెంట్ బెంచీల వితరణ..

ప్రజాదివాస్




కామారెడ్డి జిల్లా బీర్కూర్ ఎంజేపీ పాఠశాల/కళాశాల ఆవరణలో విద్యార్థుల తల్లిదండ్రులు, బంధువులు కూర్చోవడానికి సిమెంట్ బెంచీలు ఏర్పాటు చేయాలని లయన్స్ క్లబ్ సభ్యులను కోరగా, లయన్స్ క్లబ్ జోన్ చైర్మన్ సీతలే రమేష్ స్పందించి బెంచీలు ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు.అదే విషయాన్ని నిజామాబాద్‌కు చెందిన బృందావన్ హాస్పిటల్ యాజమాన్యం దృష్టికి తీసుకెళ్లగా వారు కూడా సానుకూలంగా స్పందించారు. ఇచ్చిన మాట ప్రకారం బోధన్ నుంచి సుమారు రూ.25 వేల విలువైన ఐదు సిమెంట్ బెంచీలను తెప్పించి బీర్కూర్ ఎంజేపీ పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా లయన్స్ క్లబ్ జోన్ చైర్మన్ సీతలే రమేష్, నిజామాబాద్ బృందావన్ హాస్పిటల్ యాజమాన్యం, బీర్కూర్ లయన్స్ క్లబ్ సభ్యులకు పాఠశాల యాజమాన్యం కృతజ్ఞతలు తెలిపింది.ఈ కార్యక్రమంలో ఎంజేపీ కళాశాల/పాఠశాల ప్రిన్సిపాల్ గోపీచంద్ రాథోడ్ పాల్గొన్నారు

# అశ్వారావుపేట సోషల్ మీడియాలో బిఆర్ఎస్ కార్యకర్తకు ప్రాణభయం






ప్రజాదివాన్
అశ్వారావుపేట మండలంలో రాజకీయ వాతావరణం అత్యంత ఉద్రిక్తంగా మారింది. సమస్యల పరిష్కారం, ప్రజా సంక్షేమం పక్కనబెట్టి క్షేత్రస్థాయి శ్రేణులు సవాళ్లు, ప్రతిసవాళ్లతో వ్యక్తిగత కక్షలకు తెగబడుతుండటంతో స్థానికులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అధికార కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీల మధ్య చెలరేగిన వాట్సాప్ గ్రూప్ వివాదం ఇప్పుడు ఒక సామాన్య కార్యకర్త ప్రాణాల మీదకు తీసుకువచ్చింది! గుమ్మడిపల్లి గ్రామానికి చెందిన బిఆర్ఎస్ మద్దతుదారుడు దేరంగుల రాంబాబు, సెప్టెంబర్ 9న గ్రామపంచాయతీ వాట్సాప్ గ్రూప్‌లో మాజీ ఎమ్మెల్యే తాటి వెంకటేశ్వర్లుకు మద్దతుగా ఒక వీడియో షేర్ చేశారు. దీనిపై ఆగ్రహం వ్యక్తం చేసిన కాంగ్రెస్ శ్రేణులు , బిఆర్ఎస్ పార్టీ వ్యతిరేక వీడియోలను అదే గ్రూపులో వీరు కూడా పోస్ట్ చేశారు. దీనికి ప్రతిగా రాంబాబు కూడా కాంగ్రెస్ పై దాడుల వీడియోను షేర్ చేయడంతో వివాదం ఒక్కసారిగా ముదిరింది. ఆగ్రహంతో ఊగిపోయిన కాంగ్రెస్ కార్యకర్తలు రాంబాబును లక్ష్యంగా చేసుకుని "నిన్ను చంపుతాం, బట్టలు ఊడదీసి కొడతాం" అంటూ అసభ్య పదజాలంతో తీవ్ర బెదిరింపులకు దిగారు. ఇట్టి విషయంపై గ్రామంలో పంచాయతీ ఏర్పాటు చేసినా కాంగ్రెస్ పార్టీకి చెందిన వారు పెద్దల సమక్షంలో లెక్కచేయకపోవడంతో, బాధితుడు రాంబాబు సెప్టెంబర్ 10న అశ్వారావుపేట పోలీసులను ఆశ్రయించారు. అయితే స్థానిక పోలీసుల నుండి తగిన స్పందన రాకపోవడంతో ఆయన జిల్లా ఎస్పీ, డిఎస్పీలను కలవాల్సి వచ్చింది. ఉన్నతాధికారుల ఆదేశాలతో సెప్టెంబర్ 13న పోలీసులు కేసు నమోదు చేసినప్పటికీ, అది కేవలం నామమాత్రపు సెక్షన్లతో సరిపెట్టారని బాధితుడు వాపోతున్నారు. బిఆర్ఎస్ పార్టీ కార్యకర్త రాంబాబు స్వేచ్ఛగా తిరుగుతున్న కాంగ్రెస్ పార్టీ వారు మళ్లీ బెదిరింపులకు దిగుతున్న చంపుతామని బెదిరిస్తున్నా పోలీసులు పట్టించుకోవడంలేదని రాంబాబు తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. "రేపొద్దున నాకు ఏ ప్రమాదం జరిగినా దానికి కాంగ్రెస్ నేతలు, నిర్లక్ష్యంగా వ్యవహరించిన పోలీసులే పూర్తి బాధ్యత వహించాలి" అని ఆయన స్పష్టం చేశారు. అధికారంలో ఉన్నాం కదా అని ప్రత్యర్థులపై విరుచుకుపడటం, వారికి రక్షణగా చట్టాన్ని అమలు చేయాల్సిన యంత్రాంగం నిలబడటం ప్రజాస్వామ్యానికి మచ్చగా మారిందని స్థానికులు మండిపడుతున్నారు. ఉన్నతాధికారులు ఇప్పటికైనా జోక్యం చేసుకుని సమగ్ర విచారణ జరిపి, రాజకీయ ఒత్తిళ్లకు లొంగకుండా బాధితుడికి రక్షణ కల్పించి న్యాయం చేయాలని గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు.

**ఎస్ హెచ్ ఓ.యయాతి రాజు వివరణ:-**

ఈ విషయమై అశ్వారావుపేట పోలీస్ స్టేషన్ ఎస్ హెచ్ఓ యయాతిరాజు ను వివరణ కోరగా బాధితులు ఫిర్యాదు ఇచ్చిన వెంటనే విచారణ జరిపిస్తామని, విచారణ తరువాతనే ఎఫ్ఐఆర్ నమోదు చేస్తామని దేరంగుల రాంబాబు విషయంలో కూడా విచారణ జరిపించి ఎఫ్ఐఆర్ నమోదు చేశామని, ఫిర్యాదు అందిన తరువాత వారం రోజులు విచారణకు సమయం ఉంటుందని తెలిపారు. దేరంగుల రాంబాబు ఫిర్యాదుపై ఎఫ్ఐఆర్ నమోదయిందని, మరలా ఎవరైనా బెదిరింపులకు గురిచేసినా, ఇబ్బందులకు గురి చేసినా వెంటనే పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు ఇస్తే మరొక కేసు కూడా నమోదు చేస్తామని ఎస్ఐ యయాతి రాజు వివరణ ఇచ్చారు.
16

# లక్ష్మణ్ నాయక్‌ను పరామర్శించిన ఇనగాల వెంకట్రామ్ రెడ్డి

**– హనుమకొండ డీసీసీ అధ్యక్షులు ఇనగాల వెంకట్రామ్ రెడ్డి**



ప్రజాదివాన్
ఎంజీఎం ఆస్పత్రిలో మండల అధ్యక్షుడి పరామర్శ, సీనియర్ నాయకుడి నివాసంలో స్మరణ సభకు హాజరైన హనుమకొండ డీసీసీ అధ్యక్షులు ఇనగాల వెంకట్రామ్ రెడ్డి హనుమకొండ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు ఇనగాల వెంకట్రామ్ రెడ్డి నగరంలో పలు రాజకీయ కార్యక్రమాల్లో పాల్గొన్నారు.వేలేర్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడికి పరామర్శ స్టేషన్ ఘన్‌పూర్ నియోజకవర్గం, వేలేర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు లక్ష్మణ్ నాయక్‌పై నిన్న గుర్తుతెలియని వ్యక్తులు దాడి చేసి గాయపరిచిన విషయం తెలిసిందే. ప్రస్తుతం వరంగల్ ఎంజీఎం ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న లక్ష్మణ్ నాయక్‌ను నేరుగా వెళ్లి పరామర్శించారు. ఆయన ఆరోగ్యం మరియు అందుతున్న వైద్య సహాయం గురించి అక్కడి వైద్యులతో మాట్లాడి వివరాలు అడిగి తెలుసుకున్నారు. లక్ష్మణ్ నాయక్‌కు మెరుగైన వైద్యం అందించాలని డాక్టర్లను కోరుతూ, బాధితుడికి మరియు వారి కుటుంబ సభ్యులకు కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు.సీనియర్ నాయకులు అంబేద్కర్ రాజు మాతృమూర్తి స్మరణ సభకు హాజరు హనుమకొండ పెద్దమ్మగడ్డలోని స్వగృహంలో నిర్వహించిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, హనుమకొండ మాజీ బ్లాక్ అధ్యక్షులు అంబేద్కర్ రాజు మాతృమూర్తి స్వర్గీయ లక్ష్మి జ్ఞాపకార్థ కూటము (స్మరణ సభ) కార్యక్రమానికి హాజరయ్యారు.లక్ష్మి చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం అంబేద్కర్ రాజు కుటుంబ సభ్యులను పరామర్శించి, వారికి సానుభూతిని తెలియజేశారు.

# రైతులకు ఆధునిక వ్యవసాయ పద్ధతులపై శిక్షణ

ప్రజాదివాన్
ములకలపల్లి మండలం, పొగళ్లపల్లి రైతు వేదికలో 18.09.2026న వ్యవసాయ సాంకేతిక యాజమాన్య సంస్థ (ఏ టీ ఎం ఏ) ఆధ్వర్యంలో రైతులకు ఆధునిక వ్యవసాయ పద్ధతులు, పంటల సాగు మరియు వాతావరణ మార్పులకు అనుగుణంగా వ్యవసాయం తదితర అంశాలపై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో వరిలో సన్న రకాల సాగు, హెచ్ టి ప్రత్తి సాగు యొక్క ప్రతికూల ప్రభావాలు, నానో ఎరువుల వాడకంప్రయోజనాలు, ఆయిల్ పామ్ మరియు నూనె గింజల సాగు, సమగ్ర వ్యవసాయం, వాతావరణ మార్పులకు అనుగుణంగా వ్యవసాయం వంటి అంశాలపై రైతులకు అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా జిల్లా వ్యవసాయ అధికారి బాబు రావు.మాట్లాడుతూ, మారుతున్న వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా రైతులు పంటల సాగులో శాస్త్రీయ, ఆధునిక పద్ధతులను పాటించాలని సూచించారు. పంటల ఎంపిక, ఎరువుల వినియోగం, నీటి యాజమాన్యం తదితర అంశాల్లో వ్యవసాయ శాఖ సూచనలను పాటించడం ద్వారా ఉత్పాదకతను పెంచుకోవచ్చని తెలిపారు. కృషి విజ్ఞాన కేంద్రం, కొత్తగూడెం కోఆర్డినేటర్ భరత్ మాట్లాడుతూ, రైతులు పంటల వైవిధ్యాన్ని పెంచుతూ ప్రత్యామ్నాయ పంటల సాగుపై దృష్టి సారించాలని సూచించారు. ఆయిల్ పామ్, నూనె గింజల సాగుతో పాటు సమగ్ర వ్యవసాయ విధానాలను అవలంబించడం ద్వారా వ్యవసాయంలో స్థిరమైన ఆదాయాన్ని పొందే అవకాశాలను వివరించారు. సహాయ వ్యవసాయ సంచాలకులు రవి కుమార్ మాట్లాడుతూ రైతులకు సాంకేతిక అంశాలపై అవగాహన కల్పిస్తూ, నానో ఎరువుల వినియోగం, వాటి ప్రయోజనాలు మరియు శాస్త్రీయ పద్ధతిలో వినియోగించాల్సిన విధానాలను వివరించారు. వాతావరణ మార్పుల ప్రభావాలను దృష్టిలో ఉంచుకుని పంటల సాగులో తగిన మార్పులు చేసుకోవాలని సూచించారు.మండల వ్యవసాయ అధికారి అరుణ్ బాబు. మాట్లాడుతూ, రైతులు వ్యవసాయ శాఖ అందిస్తున్న సాంకేతిక సూచనలు, సేవలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. సన్న రకాల వరి సాగు, హెచ్ టి ప్రత్తి సాగు వల్ల కలిగే ప్రతికూల ప్రభావాలు, ప్రత్యామ్నాయ పంటలు మరియు



సమగ్ర వ్యవసాయ విధానాలపై రైతులకు వివరించారు.పొగళ్లపల్లి సర్పంచ్ మడకం రవి గారు మాట్లాడుతూ, రైతుల కోసం ఇలాంటి శిక్షణ కార్యక్రమాలు నిర్వహించడం ద్వారా ఆధునిక వ్యవసాయ పద్ధతులపై అవగాహన పెంపొందుతుందని తెలిపారు. రైతులు శాస్త్రీయ పద్ధతులను అవలంబించి వ్యవసాయాన్ని మరింత లాభదాయకంగా మార్చుకోవాలని సూచించారు.ఈ శిక్షణ కార్యక్రమంలో రైతులు పాల్గొని, వివిధ వ్యవసాయ అంశాలపై అధికారులతో తమ సందేహాలను నివృత్తి చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారులు సుజాత, రమేష్, సూరిబాబు మరియు రైతులు పాల్గొన్నారు.
18

# ప్రభుత్వ జూనియర్ లో విద్యార్థులకు ఉచితంగా బ్యాగులు,బూట్లు, సాక్సులు పంపిణీ

**– ఆత్మకూర్ ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ కవిత**



ప్రజాదివాన్
ఆత్మకూరు మండలంలో ప్రభుత్వ జూనియర్ కళాశాలలో శ్రీ క్రవారం విద్యార్థులకు ఉచితంగా బ్యాగులు, బూట్లు, సాక్సులు అందించడం సంతోషకరమైన విషయం.ఇలాంటి సదుపాయాలు విద్యార్థుల చదువుకు, పాఠశాల హాజరుకు ఉపయోగపడతాయి.ప్రభుత్వ విద్యాసంస్థల్లో చదువుతున్న విద్యార్థులకు అవసరమైన సహకారం అందడం అభినందనీయం.విద్యార్థుల విద్యాభివృద్ధి, సంక్షేమం కోసం మరిన్ని కార్యక్రమాలు కొనసాగించాలని కోరుకుంటున్నాము.ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి,సంబంధిత ప్రభుత్వ శాఖలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నాము. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ కవిత మరియు ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

# సెప్టెంబరు 28న అశ్వారావుపేటలో టీజేఎంయు ప్రథమ మహాసభ

**– జర్నలిస్టుల హక్కులు, ఆత్మగౌరవ పోరాటానికి కదలిరండి**

ప్రజాదివాన్
అశ్వారావుపేట సమాజానికి కళ్లుగా, పాలకులకు ప్రజల గొంతుకగా నిలుస్తూ ఎండనక, వాననక అహోరాత్రులూ శ్రమిస్తున్న వర్కింగ్ జర్నలిస్టుల హక్కుల సాధన, సంక్షేమమే ధ్యేయంగా ఈ నెల 28వ తేదీన అశ్వారావుపేట నియోజకవర్గ ప్రథమ మహాసభను నిర్వహిస్తున్నట్లు తెలంగాణ జర్నలిస్ట్ మీడియా యూనియన్ నాయకులు తెలిపారు.తెలంగాణ జర్నలిస్ట్ మీడియా యూనియన్ వ్యవస్థాపకులు మరియు రాష్ట్ర అధ్యక్షులు ప్రముఖ సీనియర్ జర్నలిస్ట్ ఇనపనూరి ప్రభాకర్ ఆదేశాల మేరకు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, అశ్వారావుపేట పట్టణంలోని కెమిలాయిడ్స్ గెస్ట్ హౌస్ వేదికగా సెప్టెంబరు 28 సోమవారం ఉదయం 11:00 గంటలకు ఈ మహాసభ ప్రారంభం కానుంది.ఈ సందర్భంగా యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి జి ఉదయరాఘవేంద్ర మాట్లాడుతూ నిత్యం ప్రజా సమస్యలపై కలమెత్తి పోరాడే పాత్రికేయుడు నేడు సొంత సమస్యల పరిష్కారం కోసం దిక్కుతోచని స్థితిలో ఉండటం బాధాకరమన్నారు. సమాజ రక్షణలో ముందుండే జర్నలిస్టులకు సరైన వృత్తి భద్రత, ఆరోగ్య రక్షణ లేకపోవడమే కాకుండా, సొంత గూడు లేక అద్దె ఇళ్లలోనే జీవితాలు వెళ్లదీస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వీటికి తోడు వార్తా సేకరణలో బెదిరింపులు, అక్రమ కేసులు నిత్యకృత్యమయ్యాయని పేర్కొన్నారు. మన సమస్యలను మనమే గొంతు విప్పి సాధించుకోవాలి అనే సంకల్పంతో రాజకీయ, వ్యక్తిగత భేదాలను పక్కనబెట్టి వర్కింగ్ జర్నలిస్టులంతా ఏకతాటిపైకి రావాలని




పిలుపునిచ్చారు. ఈనెల 28వ తేదీన అశ్వారావుపేట కెమిలాయిడ్స్ గెస్ట్ హౌస్ లో జరిగే తెలంగాణ జర్నలిస్ట్ మీడియా యూనియన్ ప్రథమ మహాసభను పాత్రికేయ మిత్రులు అధిక సంఖ్యలో హాజరై జయప్రదం చేయాలని వారు కోరారు.
17

# చేయూత పెన్షన్ల దరఖాస్తుల పరిశీలన..

ప్రజాదివాన్



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం త్వరలో అందించనున్న చేయూత పెన్షన్ల కోసం దరఖాస్తు చేసుకున్న అర్హీదారుల వివరాలను మండల అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలిస్తున్నారు. ఇందులో భాగంగా శు క్రవారం కల్వకుంట గ్రామంలో మిషన్ భగీరథ ఏఈ భిక్షపతి అర్హీదారుల ఇళ్లకు నేరుగా వెళ్లి వారి వివరాలను సేకరించారు. అనంతరం సేకరించిన సమాచారాన్ని చేయూత యాప్‌లో నమోదు చేశారు. అర్హులైన లబ్ధిదారులకు ప్రభుత్వ నిబంధనల ప్రకారం పెన్షన్లు అందేలా పరిశీలన ప్రక్రియ కొనసాగుతోంది. ఈ కార్యక్రమంలో విలేజ్ సెక్రటరీ సంతోష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.